# ఏపి నేర వార్తలు

## జలపాతంలోకి దూసుకెళ్లిన కారు....ఎనిమిది మంది మృతి



భువనేశ్వర్: మధ్యప్రదేశ్ రాష్ట్రం అగర్ మాల్వా జిల్లా నల్కేద వద్ద ఓ జలపాతంలోకి కారు దూసుకెళ్లడంతో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్ ని జయదేవ్ విహారకు చెందిన ఎనిమిది మంది ఉజ్జయిని బగళాముఖి అమ్మవారి దర్శనానికి కారులో బయలుదేరారు. మార్గంమధ్యలో వీరు ప్రయాణిస్తున్న కారు.. నల్కేద వద్ద అదుపుతప్పి జలపాతంలోకి దూసుకెళ్లింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. వీరిలో ఇద్దరు మహిళలు, ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మధ్యప్రదేశ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెళ్లయిన 18 రోజులకే కాలేజ్ బిల్డింగ్‌పై నుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

### వరకట్న వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థిని



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన ఏనుగు మధుసూదన్ రెడ్డి కుమార్తె పల్లవి (20).. ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది ఈ ఏడాది ఆగస్టు 30న చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శ్రీకాంత్ రెడ్డితో పల్లవికి వివాహం జరిపించిన పెద్దలు పెళ్లయిన కొద్ది రోజులకే అదనపు కట్నం కోసం భర్త నుంచి శారీరకంగా, మానసికంగా వేధింపులు మొదలవడంతో వాటిని భరించలేక తాను చదువుతున్న కళాశాల భవనం మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య తొలుత జీడిమెట్లలోని నీలిమ ఆసుపత్రికి, అనంతరం మేడిపల్లిలోని శ్రీకర ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో పల్లవి మృతి పల్లవి తల్లి సంధ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్న ఘట్‌కేసర్ పోలీసులు..!

## గుర్తుతెలియని యువకుడి మృతి



ఏలూరు పవర్‌పేట రైల్వే ప్లాట్‌ఫాం సమీపంలో రైలు నుంచి పడిపోయినట్లు భావిస్తున్న గుర్తుతెలియని యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి వయసు సుమారు 25 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు తెలిపారు. చామన ఛాయ, నల్లటి జుట్టు, కోల ముఖాకృతి కలిగి ఉండగా, సారంగు రంగు టీషర్టు ధరించి ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. రాత్రి సమయంలో గుర్తుతెలియని రైలు నుంచి పవర్‌పేట ప్లాట్‌ఫాం సమీపంలో పడిపోయిన యువకుడిని ట్రాక్‌మెన్, నైట్ బీట్ పోలీసులు గుర్తించి 108 అంబులెన్స్‌లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్టేషన్ మాస్టర్ నుంచి అందిన సమాచారంతో ఏలూరు జీఆర్పీ పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలియరావడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడిని గుర్తించిన వారు లేదా అతని కుటుంబ సభ్యుల గురించి సమాచారం ఉన్నవారు ఏలూరు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ ఎం.ఎస్.ఎన్. ప్రసాద్‌ను 99891 09912 నంబర్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

## కుటుంబాల అంగీకారం లేక.. చెట్టుకు ఉరేసుకుని యువ జంట మృతి

ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ జిల్లా సెంజని గ్రామంలో 17 ఏళ్ల సుధ, 19 ఏళ్ల అనిల్ మృతదేహాలు పొలంలో చెట్టుకు వేలాడుతూ కనిపించాయి. ఇద్దరూ ఒకే గ్రామానికి చెందినవారు. కొంతకాలంగా ప్రేమలో ఉన్నారని.. పెళ్లికి కుటుంబాలు అంగీకరించలేదని గ్రామస్థులు తెలిపారు. కుటుంబాల నిరాకరణతో మనస్తాపానికి గురైన ఇద్దరూ గ్రామానికి కిలోమీటర్ దూరంలోని పొలం లో అత్మహత్య చేసుకున్నట్లు సమాచారం ఉదయం మృతదేహాలను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## 14 వేలు లంచం తీసుకుంటు ఏసీబీ కి చిక్కిన హాస్టల్ వార్డెన్

### ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో దాడి



ఖమ్మం : St బాయ్స్ హాస్టల్ (ఐటీ డి ఏ )చర్ల మండలం సత్యనారాయణ పురం ఎస్టీ హాస్టల్ లో వర్కర్( కుక్) జీతం చేయడానికి వార్డెన్ భూక్యా వాల్ సింహ 14 వేలు లంచం తీసుకుంటుఏసీబీ కి చిక్కాడు. లంచం ఇవ్వడం ఇష్టం లేని కుక్ ఏసీబీ ని అశ్రాయించారు. ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో అధికారులు దాడి చేసిఈ రోజు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మారు మూల ప్రాంతాల నుండి కూడా ఏసీబీ ఫిర్యాదులు అందుతున్నాయి. ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో విజయవంతం గా దాడులు చేసి పట్టుకుంటున్నారు.

## కావలి 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్యాంబ్లింగ్ స్థావరంపై ఆకస్మిక దాడి -- ఆరు మంది అరెస్ట్..

జిల్లాలో పేకాట, గ్యాంబ్లింగ్ తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాల నిర్మూలనకు జిల్లా ఎస్పీ డా. అజితా వెజెండ్ల, IPS గారి ఆదేశాల మేరకు పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఈరోజు అనగా 19.09.2026న కావలి 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంకు వీధి నందు ఆఫీసియల్ క్లబ్ లో గ్యాంబ్లింగ్ ఆడుతున్నారనే విశ్వాసనీయ సమాచారం పై కావలి 1టౌన్ పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతున్న 6 గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 23,590/- నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టారు. జిల్లాలో నేరాల నియంత్రణలో భాగంగా పేకాట, మట్కా, గ్యాంబ్లింగ్, కోడిపందేలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

## నేడు గురజాడ జయంతి..

### నివాళులు అర్పించిన కలెక్టర్ కీర్తి చేకూరి




గోకవరంసెప్టెంబర్ 21 జి ఎస్ బి వార్త : మహాకవి గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా సోమవారం బొమ్మూరు కలెక్టరేట్ వీజీఆర్ఎస్ హాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడారు. సాహిత్యం ద్వారా సామాజిక చైతన్యం, సంస్కరణలకు గురజాడ కృషి చేశారని, కన్యాశుల్కం రచన ద్వారా దురాచారాలను ప్రశ్నించారని గుర్తుచేశారు.

## పశు వుల అక్రమ రవాణా - పట్టించుకోని అధికారులు



గోకవరం సెప్టెంబర్ 21 జిఎస్బి వార్త : సోమవారం గోకవరంలో జరిగేవారపు సం తలో పశువులను అక్రమంగా తరలిస్తున్న ఘటన మరోసారి వెలుగులోకి వచ్చింది. ప్రతి సోమవారం జరిగే వార పు సంత లొ నిబంధనలకు విరుద్ధంగా ఒకే వాహనంలో పదుల సంఖ్యలో గోవులను కుక్కి తరలిస్తున్న దృశ్యం స్థానికుల కంట పడింది వాహనంలో ప్రతి సోమవారం మూగజీవాలనఅత్యంత క్రూరంగా, ఊపిరి ఆడకుండా హైదరాబాద్ రాజమహేంద్రి వంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒకదానిపై ఒకటి పడిపోయేలా, ఎటువంటి జాగ్రత్తలు లేకుండా తీసుకెళ్తున్న తీరు చూస్తే పశు సంరక్షణ చట్టాలను ఉల్లంఘిస్తున్నట్లు స్పష్టమవుతోంది. సాధారణంగా పశువుల రవాణాకు ప్రభుత్వ అనుమతి, వైద్య ధృవీకరణ పత్రాలు, వాహనంలో తగిన వసతి తప్పనిసరి. కానీ ఈ వాహనంలో ఏ నిబంధనలు పాటించలేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ మార్గంలో పోలీసులు, పశు సంవర్ధక శాఖ అధికారులు నిఘా పెంచి, ఇలాంటి అక్రమ రవాణాలపై చర్యలు తీసుకోవాలని, మూగజీవాలను కాపాడాలని స్థానికులు, గో ప్రేమికులు కోరుతున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే విజయం

### ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి



కాకినాడ సిటీ సెప్టెంబర్ 21 జి ఎస్ బి వార్త : రాబోయే స్థానిక సంస్థలు, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్‌స్వీప్ చేయడం ఖాయమని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాకినాడ సిటీలో నిర్వహించిన పార్టీ శ్రేణుల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు పూర్తిగా సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో 'నవరత్నాలు' పథకాల ద్వారా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి పేద ప్రజలకు అండగా నిలిచామని గుర్తుచేశారు. ప్రజల వద్దకు అభివృద్ధి పనులను తీసుకెళ్లాలి 2019 నుంచి 2024 వరకు తమ పాలనలో కాకినాడలోని అన్ని వార్డులలో తాగునీరు, డ్రైనేజీలు, నాణ్యమైన రహదారులు, కమ్యూనిటీ హాళ్ల వంటి మౌలిక సదుపాయాలను రికార్డు స్థాయిలో అభివృద్ధి చేశామని ద్వారంపూడి తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతి శూన్యమని, రెండు ప్రభుత్వాల పనితీరులోని వ్యత్యాసాన్ని ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని అన్నారు. పార్టీ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రతి కార్యకర్త ధైర్యంగా, గర్వంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించాలని, రానున్న ఎన్నికల్లో పార్టీ విజయకేతనం ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన శ్రేణులకు పిలుపునిచ్చారు.

## వైసీపీకి మాజీ వైస్ చైర్మన్ దంపతులు రాజీనామా



పెద్దాపురం, సెప్టెంబర్ 21, జి ఎస్ బి వార్త : పెద్దాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దంపతులు వీడారు. గతంలోనే వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు మీడియా సమావేశంలో ప్రకటించిన పెద్దాపురం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కనకాల మహాలక్ష్మి, వైసీపీ సీనియర్ నాయకులు కనకాల సుబ్రహ్మణ్యేశ్వరరావు లు సోమవారం అధికారికంగా వారి రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పంపించారు. ఈ సందర్భంగా వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు అధికారికంగా వారు ప్రకటించారు. ఈ మేరకు వారు రాజీనామా లేఖను విడుదల చేశారు. లేఖలో వ్యక్తిగత కారణాల వల్ల పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తాము నిర్వహిస్తున్న అన్ని పదవులకు రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంతకాలం సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు జనసేనలో చేరిక... అయితే వీరిద్దరూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. పిఠాపురం పర్యటనలో ఉన్న పవన్ కళ్యాణ్ సమక్షంలో వీరి చేరిక ఉండనున్నట్లు తెలుస్తోంది.

## తెదేపా లో భారీ చేరికలు...

పెద్దాపురం, సెప్టెంబర్ 21, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మున్సిపాలిటీ లోని 29వ వార్డులో వార్డుకు చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళలు, యువకులు, పెద్దలు భారీ సంఖ్యలో సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో, కాకినాడ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు సమక్షంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప పార్టీలో చేరిన ప్రజలకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై తెదేపా లో చేరేందుకు ప్రజలు అధికంగా ముందుకొస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు.



## గణపతి మండపం వద్ద భారీ అన్నదానం




సామర్లకోట, సెప్టెంబర్ 21, జి ఎస్ బి వార్త : గణపతి నవరాత్రులు పురస్కరించుకుని సామర్లకోట మట్టపల్లి వారి వీధిలో శ్రీ బాల వరసిద్ధి వినాయక స్వామి వారి పందిరి మండపం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 35 సంవత్సరాలు పైబడి మట్టపల్లి వారి వీధిలో వినాయాక చవితి వేడుకలను చేపడుతున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని వైసిపి అయ్యరక విభాగ రాష్ట్ర అధ్యక్షులు ఆవాల లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ జట్ల మోహన్ లు ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక మండపంలో సుమారు 5 అడుగుల మట్టి గణపతి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 5వేల మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు దన్నిన శ్రీహరి, లంక పూర్ణ చంద్రశేఖర్, రాజేష్, వాసు, శేఖర్, సత్యవతి, ఆదిత్య, గుప్తా, జగన్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కు అభినందన...




సామర్లకోట, సెప్టెంబర్ 21, జి ఎస్ బి వార్త : ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలలో సామర్లకోట తహసీల్దార్ కె చంద్రశేఖర రెడ్డి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం సామర్లకోట తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది చంద్రశేఖర రెడ్డి ని ఘనంగా సన్మానించి అభినందించారు. దుస్సాలువా కప్పి, మొక్కను అందజేసి సిబ్బంది అభినందనలు తెలిపారు. కాగా ఆయన పదవీకాలంవిజయవంతంగా కొనసాగాలని, రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## ఘనంగా గణపతి హోమం



అమలాపురం సెప్టెంబర్ 21( జి ఎస్ బి వార్త) : కోనసీమ జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి అమలాపురం స్థానిక భూపయ్య అగ్రహారం మహానందం అపార్ట్మెంట్లో గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గణపతి హోమం ఘనంగా జరిగింది నటరాజ శర్మ ఆధ్వర్యంలో గణపతి హోమం జరిగింది అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, భాస్కర్, కృష్ణంరాజు, రామలింగరాజు, శాస్త్రి, భగవాన్ పాల్గొన్నారు

## జగ్గంపేటలో అంగరంగ వైభవంగా నూతన జైపూర్ స్వీట్ స్టాల్ ప్రారంభం : మారిశెట్టి భద్రం



జగ్గంపేట సెప్టెంబర్ 21:జి ఎస్ బి వార్త : స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో లక్ష్మీ గ్రూప్ వారి నూతన జైపూర్ స్వీట్ స్టాల్ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట మండల మాజీ వైస్ ఎంపీపీ మారిశెట్టి భద్రం, జగ్గంపేట నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు, టౌన్ టీడీపీ అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి హాజరై రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించి, మొదటి కొనుగోలు చేశారు. అనంతరం షాపు యజమాని భారత్ మాలి వచ్చిన అతిథులను ఘనంగా సత్కరించారు. నూతన వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని అతిథులు ఆకాంక్షించార

## బ్రహ్మోత్సవ సేవా సిబ్బందికి వస్త్ర బహుమానం అందజేసిన జ్యోతుల నెహ్రూ మణి దంపతులు

### సూర్యప్రభ వాహనంపై మలయప్ప స్వామి వైభవాన్ని తిలకించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు, జ్యోతుల లక్ష్మీదేవి

జగ్గంపేట, తిరుమల సెప్టెంబర్ 21 :జి ఎస్ బి వార్త తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భక్తిశ్రద్ధలతో సేవలందిస్తున్న శ్రీవారి ఆలయ అర్చకులు, వేద పారాయణదారులు, టీటీడీ సిబ్బందికి, వాహన బేరర్లుకు,సన్నాయి మేళం సిబ్బందికి టీటీడీ బోర్డు సభ్యులు , టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు , జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, ఇరిపాక శివకేశవల క్షేత్ర అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల మణి దంపతులు వస్త్ర బహుమానం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. అనంతరం సూర్యప్రభ వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరిస్తున్న మలయప్ప స్వామిని జ్యోతుల నెహ్రూ మణి దంపతులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి, టీటీడీ బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మెడికవర్‌లో అత్యాధునిక క్యాన్సర్ వింగ్ ప్రారంభం



కాకినాడ సిటీ సెప్టెంబర్ 21 జి ఎస్ బి వార్త : క్యాన్సర్ రోగులకు అత్యాధునిక వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో కాకినాడ మెడికవర్ హాస్పిటల్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'క్యాన్సర్ వింగ్' ఘనంగా ప్రారంభమైంది. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ విభాగాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చిట్టీడి శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు దుగ్గన బాబ్జీ విశిష్ట అతిథులుగా పాల్గొని ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ మాట్లాడుతూ, కాకినాడ పరిసర ప్రాంత ప్రజలకు అత్యాధునిక క్యాన్సర్ చికిత్సను స్థానికంగా అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. నాణ్యమైన వైద్యాన్ని అందించడంలో మెడికవర్ హాస్పిటల్స్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ ఎన్. అంజిబాబు మాట్లాడుతూ, క్యాన్సర్ నిర్ధారణ నుంచి సమగ్ర చికిత్స వరకు అన్ని సేవలను ఒకే వేదికపై అందించేందుకు ఈ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. మెడికల్, సర్జికల్, రేడియేషన్ ఆంకాలజీ విభాగాల సమన్వయంతో ప్రతి రోగికి అవసరమైన వ్యక్తిగతీకరించిన చికిత్సను అందిస్తామని చెప్పారు. అనంతరం ఆసుపత్రి వైద్య నిపుణులు మాట్లాడారు: డా. మురళీధర్ (మెడికల్ ఆంకాలజిస్ట్): క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని, స్థానికంగా ఈ సేవలు లభించడం రోగులకు ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. డా. పృథ్వీ రాజ్ ఒ డా. ప్రదీప్ భాస్కర్ (రేడియేషన్ ఆంకాలజిస్టులు): ఆధునిక రేడియేషన్ థెరపీ ద్వారా రోగి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, క్యాన్సర్ కణాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని ఖచ్చితత్వంతో చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. డా. సమంత్ కుమార్ ఒ డా. శివ భరత్ (సర్జికల్ ఆంకాలజిస్టులు): క్యాన్సర్ చికిత్సలో శస్త్రచికిత్స కీలక పాత్ర పోషిస్తుందని, శరీరంలో అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కాకినాడలోనే పూర్తిస్థాయి క్యాన్సర్ కేర్ అందుబాటులోకి రావడంతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజలకు దూరప్రాంతాలకు వెళ్లే శ్రమ తప్పనుందని వైద్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోషకాహారం పై అవగాహన అవసరం...



సామర్లకోట, సెప్టెంబర్ 21, జి ఎస్ బి వార్త : పోషకాహారం పై లబ్ధిదారులకు అవగాహన అవసరం అని సిడిపిఓ జీ ఉష, తహసిల్దార్ కే చంద్రశేఖర్ రెడ్డిలు అన్నారు. జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆదేశాలు మేరకు పెద్దాపురం ప్రాజెక్ట్ అధికారి జి ఉషా అధ్యక్షతన సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలోని ప్రాజెక్ట్ కార్యాలయంలో అయోధ్య రామపురం సెక్టార్, బ్రౌన్ పేట సెక్టార్ ల పరిధిలో పోషణ మాసం 2026 మన అంగన్వాడి–మన బాధ్యత కార్యక్రమాలలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా తహశీల్దార్ కె చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. అంగన్వాడీ కార్యకర్తలు ప్రధానంగా సామ్, మామ్ కేటగిరిలో ఉన్న పిల్లలను 77 కాలంలతో సర్వే ఏ విధంగా చెయ్యాలోసీడీపీఓ ఉష వివరించారు. అలాగే పోషకాహార ప్రాధాన్యతపై తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషకారాన్ని లబ్దిదారులకు సమయానికి అందించాలన్నారు. అలాగే అందిస్తున్న పోషకాలను సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా వాటిపై లబ్ధిదారులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు ఎన్ ఉమాదేవి, ఎండి సుల్తాన్ బీబీ, హెచ్ ఆర్ పి ఆశ, క్రాఫ్ట్ ఎన్జీవో పుష్ప, ఎఎన్ఎం ప్రేమ, తల్లులు, అంగన్వాడి కార్యకర్తలు హాజరయ్యారు.

# ఆత్రేయపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



ఆత్రేయపురం (జీఎస్బీ వార్త) సెప్టెంబర్ 21 :ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ చివరి సర్వసభ్య సమావేశం సోమవారం మండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి కుందా అన్నపూర్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా మండలంలో కొనసాగుతున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాల అమలు తీరుపై చర్చించారు. మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల పదవీకాలం ఈ నెల 24వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో, ఎంపిడిఓ పి.వి.ఆర్.కె. రాజు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి. రామస్వరూప్ ఆధ్వర్యంలో మండల పరిషత్ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి కుందా అన్నపూర్ణ మాట్లాడుతూ, తన పదవీకాలంలో మండల అభివృద్ధికి చేపట్టిన వివిధ కార్యక్రమాలు, పూర్తిచేసిన అభివృద్ధి పనుల వివరాలను వివరించారు. తన పదవీకాలంలో సహకరించిన మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీ ధన్యవాదాలు తెలిపారు. మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. మండల పరిషత్ సభ్యుల పదవీకాలం ముగింపు సందర్భంగా నిర్వహించిన ఈ చివరి సర్వసభ్య సమావేశం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. సభ్యులు తమ పదవీకాలంలో ఎదురైన అనుభవాలను, మండల అభివృద్ధికి చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ పరస్పరం అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పెన్మెత్స బంగార్రాజు, నిచ్చెనకోళ్ల రాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, శ్రీమతి పల్లి మంగా దేవి, ఎంపీటీసీ సభ్యులు, సరెళ్ళ ధనలక్ష్మి, చిలువూరి నాగ రామ సత్యనారాయణ రాజు ,చిర్రా రత్నకుమారి, చల్లపూడి కుమారి, తూము రామకృష్ణ చక్రధర కాశీ విశ్వనాథం, మెర్ల వీరబాబు, పాలా చిన వెంకటరమణ, కొవ్విలి లక్ష్మి, బందెల రాజేశ్వరి, కేతా వరలక్ష్మి, మట్టా లక్ష్మి, ఎపుగంటి వీరరాఘవులు, పల్లికొండ మాచరమ్మ, వేముల వెంకన్నబాబు, కో–ఆప్షన్ సభ్యులు పల్నాటి సామ్యుల్, రెడ్డి జయపాల్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో ముమ్మిడివరం పవర్‌కిక్ విద్యార్థుల సత్తా

ముమ్మిడివరం, సెప్టెంబర్ 21 (జీఎస్బీ వార్త ): అమలాపురంలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో సెప్టెంబర్ 20న నిర్వహించిన 2వ ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్––2026లో ముమ్మిడివరం పవర్‌కిక్ కరాటే విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి నాలుగు పతకాలు సాధించారు. అండర్––9 కేటగిరీ కాటా విభాగంలో నాగులాపల్లి లలిత బంగారు పతకం సాధించగా, దడాల నాన్సీ, మోకా దర్శిని రజత పతకాలు కైవసం చేసుకున్నారు. అలాగే అండర్––14 కేటగిరీ ఫైట్ విభాగంలో వేదరాజు పూజిత బంగారు పతకం సాధించి సత్తా చాటింది. పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన విద్యార్థులను గ్రాండ్ మాస్టర్ ఎం.ఎం. హైదర్ అలీ, షిహాన్ పెనుమత్స చంటి, షిహాన్ చిక్కాల పనసయ్య అభినందించారు. కరాటేలో మరింతగా రాణిస్తూ భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# సత్యగిరిపై వేధపాఠశాల పరిశీలించిన ఈఓ చక్రధరరావు

## పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు



అన్నవరం,(జి ఎస్ బి వార్త),సెప్టెంబర్ – 21 : శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో సత్యగిరి కొండపై గల వేధపాఠశాలను దేవస్థానం ఈఓ ఎన్ ఎస్ చక్రధర్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందజేసే ఆహార పదార్థాలపై వంటచేసే మహిళలను ఆరా తీసారు. వేధపాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. అనంతరం పాఠశాల యందు సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వేధ విద్యార్థులకు ప్రతీరోజూ పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. అన్నదాన విభాగం పరిశీలన సత్యగిరిపై శివసదన్, విష్ణు సదన్ సత్రాల నిర్వహణ తీరు ఈఓ పరిశీలించారు. గదులు, హాల్సు, గదులయందు పరుపులు, దుప్పట్లను చక్రధరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యగిరి కొండపై ఉన్న అన్ని సత్రం గదుల యందు వినియోగించే దుప్పట్లు ,గలేబీలు, పరిసరప్రాంతాలన్నీ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు జారీచేసారు. సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు, సత్రం గదులలో మెరుగైన సౌకర్యాలు అందజేయాలన్నారు. స్వామివారి అన్నదాన విభాగాన్ని కూడా ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావు సిబ్బందితో కలసి పరిశీలన జరిపారు. అన్నదానం బయట, వెలుపల పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు నాణ్యమైన ఆహారపదార్థాలు వడ్డించాలన్నారు. దాతల వివరాల బోర్డులను పరిశీలించారు. భక్తులకు, దాతలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతీ విభాగం అధికారి తమ విధులను శ్రద్ధగా,అంకితభావంతో నిర్వర్తించాలని, భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా నడచుకోవాలని స్పష్టం చేశారు. భక్తులనుండి ఫిర్యాదులు వస్తే తక్షణం కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో అన్నదానం ఏఈఓ బలువు సత్య శ్రీనివాస్, బి ఎస్ ఎన్ రాజు, అమ్మిరాజు, తదితరులు ఉన్నారు.

# నేడు సామర్లకోటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

సామర్లకోట, సెప్టెంబర్ 21, జి ఎస్ బి వార్త : సామర్లకోట మున్సిపాలిటీ రోడ్డు వెండింగ్ వర్క్ పనుల్లో భాగంగా మంగళవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సామర్లకోట 33/11 కె.వి సబ్ స్టేషన్ పరిధి 11 కెవి అన్నపూర్ణ పీడర్,11 కెవి ఎమ్మార్వో ఆఫీస్ పీడర్ మరియు 11 కెవి బలుసుల ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు ట్రాన్స్ కో ఇఇ ఎ వి ఎన్ డి ఎస్ ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ మఠం సెంటర్, వీర రాఘవపురం, మెహర్ కాంప్లెక్స్, ఎస్బిఐ ఏరియా, పెన్షన్ లైన్, ఇస్మాయిల్ నగర్, నాగిశెట్టి వారి వీధి, రజక వీధి, చిన్న వీధి, నీలమ్మ చెరువు గట్టు, నిమ్మ తోట, కొత్త, అయోధ్య రామపురం, సంగీతరావుపేట, భాస్కర్ కాలనీ, గణపతి నగర్, గాంధీనగర్, సాయి నగర్, అమ్మనమ్మ అపార్ట్మెంట్, టిడ్కో అపార్ట్మెంట్, తాతబాబు లేఅవుట్, ఎడిబి రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందని ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్ తెలిపారు. విద్యుత్ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన తెలిపారు.

# అమలాపురంలో 82 మంది లబ్ధిదారులకు రూ. 67 లక్షల సహాయ నిధి అందజేత



అమలాపురం సెప్టెంబర్ 21( జి ఎస్ బి వార్త ) : పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు గారు కొండంత అండ సోమవారం హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద అమలాపురం నియోజకవర్గ పరిధిలోని ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు లిఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అమలాపురం నియోజకవర్గంలో 82 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 67 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఈ రోజు అందించడం జరిగిందని తెలిపారు . నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు రూ. 8 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశామని పేర్కొన్నారు. అత్యవసర వైద్య ఖర్చులతో ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని ఆనందరావు అన్నారు. పేదల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, ఒకవైపు నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తూనే... మరోవైపు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతి కుటుంబానికి సీఎం చంద్రబాబు గారు కొండంత అండగా నిలుస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో పేదరికం, అనారోగ్యం వల్ల ఏ ఒక్క కుటుంబం కూడా కుంగిపోకూడదనే ధ్యేయంతో ముఖ్యమంత్రి సంక్షేమ పాలన సాగిస్తున్నారని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఐ.పోలవరం మండలంలో ఆరో రోజుకు చేరిన వీఆర్ఏల సహాయ నిరాకరణ సమ్మె



ఐ.పోలవరం, సెప్టెంబర్ 21 (జీఎస్బీ వార్త ): ఐ.పోలవరం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) చేపట్టిన సహాయ నిరాకరణ సమ్మె ఆరో రోజుకు చేరింది. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏలు సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులకు తమ సమస్యలను వినతిపత్రాల ద్వారా తెలియజేశారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రజలు, రైతులు, నాయకులు మద్దతుగా నిలవాలని వీఆర్ఏలు కోరారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించే వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా వైసిపి యువ నేత కంటే వినయ్ తేజ..

కోరుకొండ సెప్టెంబర్ 21 (జి ఎస్ బి వార్త) : కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన మంగం శివ, చిన్నమ్ములు నివాసం ఉంటున్న తాటియాకుల పాకలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కుటుంబం సర్వం కోల్పోయి తీవ్రంగా నష్టపోయింది. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి యువ నేత కంటే వినయ్ తేజ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం అందించి, కష్టకాలంలో వారికి అండగా నిలిచారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు నేనున్నానంటూ బూరుగుపూడి గ్రామంలో మానవత్వంతో ముందుకు సాగే యువ నాయకత్వం కంటే వినయ్ తేజ అని ప్రజలు ఎప్పుడు భావిస్తూ ఉంటారు. ఈ కార్యక్రమంలో పిట్ట కృష్ణ, పెనుగుల ప్రకాశం, ఇంజే బ్రదర్స్, అల్లూరి సీతారామరాజు కాలనీ యూత్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నవరం దేవస్థానంలో క్రొత్తగా నలుగురు "వేధపండితులు" నియమించిన రాష్ట్ర ప్రభుత్వం



అన్నవరం, (జి ఎస్ బి వార్త), సెప్టెంబర్ – 21 : అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో నూతనంగా నలుగురు వేధపండితుల నియామకాలు చేపట్టారు. సోమవారం దేవస్థానం ఈఓ ఎన్. ఎస్. చక్రధరరావును ఆయన కార్యాలయం నందు కలసి క్రొత్తగా ప్రభుత్వంచే నియమింపబడిన వేధపండితులు జాయినింగ్ రిపోర్టులను అందజేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మరియు దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ ఆదేశాలతో ఈ నియామకాలు జరిగాయని ఈఓ పేర్కొన్నారు. వేదపండితుల నియామకానికి సంబంధించి గతంలో అర్హత పరీక్షలు, ప్రవేశ నోటిఫికేషన్ ద్వారా నిర్వహించడం జరిగిందని, ఈ ప్రక్రియలో బాగంగా అర్హత పొందిన వారిలో దీపక్ శర్మ (శుక్ల యజుర్వేధం),రెడ్డి వీరభద్ర రాజేష్ (శుక్ల యజుర్వేధం),గుల్లిపల్లి సీతారామ శ్రీహర్ష (కృష్ణ యజుర్వేధం),సామవేధం ఆధిత్య (కృష్ణ యజుర్వేధం) లను నూతన వేదపండితులుగా రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానానికి కేటాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా కేటాయించబడిన నలుగురు వేద పండితులు శ్రీ స్వామివారి దేవస్థానంలో కార్యనిర్వహణ అధికారి వారిని కలిసి తమ జాయినింగ్ రిపోర్టులను సమర్పించి, విధుల్లో చేరారు. నూతన వేదపండితుల జాయినింగ్ తో దేవస్థానంలో నిర్వహించబడే వేద పారాయణలు, వైదిక కార్యక్రమాలు మరియు ధార్మిక కార్యక్రమాలకు మరింత శోభ చేకూరనుందని, శ్రీ సత్యదేవుని సన్నిధిలో వేద మంత్రోచ్ఛారణలు ప్రతీనిత్యం చాలా ఘనంగా కొనసాగడంతోపాటు, రత్నగిరిపై భక్తులకు మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందించేందుకు ఈ నియామకాలు ఎంతగానో దోహదపడతాయని ఈఓ పేర్కొన్నారు.

# వెంకన్న నిత్య అన్నప్రసాద వితరణకు విరాళాలు



ఆత్రేయపురం ( జీఎస్బి వార్త) సెప్టెంబర్ 21 : మచిలీపట్నం వాస్తవ్యులు రాజేష్ బాబు, శ్రీమతి అరుణ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు 11116/- రూపాయలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు. ధవలేశ్వరం వాస్తవ్యులు మీసాల పుష్పక్ కుమార్, శ్రీమతి పద్మ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు ?26,593/-ఆ రూపాయలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు.

# గోకవరం మండలంలో యథేచ్ఛగా ఎర్రమట్టి అక్రమ తరలింపు



గోకవరం సెప్టెంబర్ 21జి ఎస్ బి వార్త : గోకవరం మండల లోని లొ ని కొత్తపల్లి కామరాజుపేట రెవెన్యూ పరిధిలో ఎర్రమట్టి అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఎటువంటి మైనింగ్ శాఖ అనుమతులు, రెవెన్యూ అనుమతులు లేకుండానే జీజదీ లతో మట్టిని తవ్వి లారీలతో తరలిస్తున్నారు. రోజుకు పదుల సంఖ్యలో లారీల్లో ఎర్రమట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఎర్రమట్టి తవ్వకాలకు మైనింగ్ శాఖ అనుమతి తప్పనిసరి. ప్రభుత్వం అనుమతించిన క్వారీ నుంచి మాత్రమే మట్టి తరలించాలి. అలాగే ప్రభుత్వానికి సీనరేజ్ ఫీజు చెల్లించాలి. కానీ ఇక్కడ ఎటువంటి నిబంధనలు పాటించడం లేదు. అనుమతులు లేకుండా ఎర్రమట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, లారీలను సీజ్ చేసి జరిమానా విధించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# అన్నవరం సత్యదేవున్ని దర్శించుకుని, ప్రత్తిపాడు నియోజవర్గ పర్యటన ప్రారంభించిన వైసీపీ ఇన్‌ఛార్జ్ ముద్రగడ గిరిబాబు



అన్నవరం, (జి ఎస్ బి వార్త), సెప్టెంబర్ – 21. ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ముద్రగడ గిరిబాబు సోమవారం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తొలి పావంచాల వద్ద కొబ్బరికాయ కొట్టి, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తొలిపావంచాల వద్ద పార్టీ నాయకులు ముద్రగడ గిరిబాబును పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన నేరేళ్ళమ్మ తల్లి ఆలయం,పంపాసత్రం వద్ద గల శివాలయం,కన్యకా పరమేశ్వరి ఆలయంతో పాటు అన్నవరంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన గణనాథుని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలో ఆయన అధికారిక పర్యటన ప్రారంభించారు. ఈసందర్బంగా గిరిబాబు మాట్లాడుతూ, ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలందరూ సంపూర్ణఆయురారోగ్యాలతో, పాడిపంటలు,సుఖసంతోషాలతో వర్ధిల్లాలని సత్యదేవున్ని వేడుకున్నట్లు తెలిపారు. అన్నవరం నుండి ప్రారంభమైన తన నియోజకవర్గ ప్రజాపర్యటన దిగ్విజయంగా సాగుతుందన్నారు. తనపై ఎంతో ఆధరణ, ఆప్యాయతలు చూపిస్తున్న నేతలు, ప్రజలకు ఈసందర్బంగా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన ముఖ్య నాయకులు మాజీ సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా, ఆసిన శ్రీనివాస్, కొండపల్లి అప్పారావు, దడాల సతీష్, బలువు మల్లేశ్వరరావు(బాబి), సరమర్ల మధుబాబు, తాటిపాక కృష్ణ, అల్లాడ సూరిబాబు, బత్తుల రవికుమార్,కొత్త సత్యనారాయణ, గణేషుల బాబ్జి, రాయి శ్రీనివాస్, గంపల సత్తిబాబు, గూనూరు పోతురాజు,కొల్లు బాబూరావు,పెద్దింటి లక్ష్మణ్, పలివెల కొండలరావు,దాసరి సత్యనారాయణ, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సినీ కబుర్లు

## నైజాంలో ప్యారడైజ్.. ఎన్ని రోజుల్లో రికార్డు బ్రేక్?



నేచురల్ స్టార్ నాని సినిమా అంటే నైజాంలో లెక్కే వేరు. సినిమా టాక్ బాగుంటే వసూళ్లు ఏ రేంజ్ లో ఉంటాయో దసరా మూవీ ఇప్పటికే చూపించింది. ఇప్పుడు అదే నాని.. అదే శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్ తో ది ప్యారడైజ్ గా వస్తున్నారు. దీంతో నైజాం బాక్సాఫీస్ దగ్గర మరోసారి రికార్డుల వేట మొదలైనట్టే కనిపిస్తోంది. మరి దసరా బెంచ్ మార్క్ ను ప్యారడైజ్ ఎన్ని రోజుల్లో దాటుతుందనేదే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. 2023లో వచ్చిన దసరా నాని కెరీర్ లోనే స్పెషల్ మూవీగా నిలిచింది. ముఖ్యంగా తెలంగాణలో ఆ సినిమాకు వచ్చిన రెస్పాన్స్ మామూలుగా లేదు. నైజాంలో దాదాపు రూ.25.96 కోట్ల షేర్ రాబట్టి నాని కెరీర్ లోనే హయ్యెస్ట్ మార్క్ ను సెట్ చేసింది. ఆ తర్వాత వచ్చిన సినిమాలు ఆ రేంజ్ నంబర్ కు దగ్గరగా వెళ్లినా.. ఆ రికార్డు మాత్రం అలాగే ఉంది. కట్ చేస్తే ఇప్పుడు ది ప్యారడైజ్ వస్తోంది. దసరా తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల మరోసారి చేతులు కలపడంతో మొదటి నుంచే ఆ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా అనిరుధ్ రవిచందర్ సంగీతం కావడంతో హైప్ మరో రేంజ్ కు వెళ్లింది. మాస్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఆ సినిమాకు నైజాంలో మంచి డిమాండ్ ఏర్పడింది. అందుకు ఎగ్జాంపులే నైజాం హక్కుల ధర. ప్యారడైజ్ నైజాం థియేట్రికల్ రైట్స్ దాదాపు రూ.37 కోట్లకు మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అంటే దసరాతో పోలిస్తే ఈసారి నాని సినిమా మార్కెట్ ఎంత పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. భారీ బిజినెస్ జరిగిన నేపథ్యంలో బాక్సాఫీస్ దగ్గర కూడా అదే రేంజ్ రన్ అవసరం కానుంది. ఇక అడ్వాన్స్ బుకింగ్స్ చూస్తుంటే ఓపెనింగ్ పై అంచనాలు మరింత పెరుగుతున్నాయి. హైదరాబాద్ లో అడ్వాన్స్ టికెట్ సేల్స్ కు మంచి రెస్పాన్స్ వస్తున్నట్లు ట్రేడ్ పండితులు చెబుతున్నారు. ాశ్రీంశీ =ముఁ – శర్వానంద్ కోసం శ్రీను వైట్ల కొత్త ఫార్ములా? దీంతో మొదటి రోజే నైజాంలో భారీ ఓపెనింగ్స్ నమోదయ్యే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఇక్కడ అసలు విషయం సినిమా టాక్ కూడా. కంటెంట్ కు పాజిటివ్ రెస్పాన్స్ వస్తే నైజాంలో వసూళ్లకు పండగే. సెప్టెంబర్ 24న రిలీజ్ అవుతున్న సినిమాకు దసరా సెలవులు కూడా కలిసి రానున్నాయి. దీంతో తొలి వీకెండ్ తర్వాత కూడా కలెక్షన్ల జోరు కొనసాగించే అవకాశం ఉంటుంది. అందుకే దసరా మూవీ రికార్డు ఎప్పట్లో బ్రేక్ అవుతుందన్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. రూ.25.96 కోట్ల షేర్ ను దాటడానికి ప్యారడైజ్ మూవీకి పెద్దగా సమయం పట్టకపోవచ్చనే అంచనాలు వినిపిస్తున్నాయి. సినిమా టాక్ స్ట్రాంగ్ గా ఉంటే తొలి వారంలోనే ఆ మార్క్ ను దాటే ఛాన్స్ ఉందని క్లియర్ గా తెలుస్తోంది. భారీ బిజినెస్, భారీ హైప్, పండగ సెలవులు.. ఇవన్నీ కలిసొస్తే నైజాంలో నాని కొత్త రికార్డులు క్రియేట్ చేయడం ఖాయమనే చెప్పాలి.

## ఏజ్ రూమర్స్‌కు చెక్.. నిజం చెప్పిన వైష్ణవి చైతన్య!



సినీ ఇండ్రస్ట్రీ లో కథానాయికల వయసుపై ఎప్పుడూ రకరకాల చర్చలు నడుస్తూనే ఉంటాయి. కొందరికి ఏజ్ పెరిగితే అవకాశాలు తగ్గిపోతాయేమోననే భయంతో తమ అసలు వయసును దాచేస్తుంటారు అనే పుకారు వుంది. అయితే, ఇటీవల 'ఎపిక్' చిత్రంతో అలరించిన యంగ్ బ్యూటీ వైష్ణవి చైతన్య మాత్రం తన ఏజ్ గురించి సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలకు ఒక్క దెబ్బతో చెక్ పెట్టేసింది. వికీపీడియాలో ఉన్న తప్పుడు సమాచారంపై స్పందిస్తూ, తన అసలు వయసు ఎంతో బహిరంగంగా చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ వివరాలు ఇలా వున్నాయి.. ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న వైష్ణవిని యాంకర్ ఆమె ఏజ్ గురించి ప్రశ్నించారు. వికీపీడియా ప్రకారం మీకు 32 ఏళ్లు అని,ఇక ఇన్‌స్టాగ్రామ్ లోకూడా ఇమెకన్నా ఈ హీరోయిన్ పెద్దదా అయినా కూడా 25 ఏళ్ల చిన్నపిల్లలా ఎలా కనిపిస్తున్నారని ఆమె బ్యూటీ సీక్రెట్ అడిగారు. దీనికి స్పందించిన వైష్ణవి.. వికీపీడియాలో ఉన్నది చూసి అందరూ పొరబడుతున్నారని, అందులో ఉన్న సమాచారం అసలు కరెక్ట్ కాదని తేల్చి చెప్పేసింది. నా అసలు వయసు 25 ఏళ్లే: తన గురించి వికీపీడియాలో వయసు మాత్రమే కాకుండా, పుట్టిన ప్రదేశం కూడా తప్పుగా రాశారని వైష్ణవి వెల్లడించింది. వికీపీడియాలో 1994లో పుట్టినట్లు, నేటివ్ ప్లేస్ కూడా తప్పు చూపిస్తుంది. కానీ, తన అసలు వయసు ప్రస్తుతం 25 ఏళ్లు మాత్రమేనని ఆమె స్పష్టం చేసింది. ఇకపై తన ఏజ్ గురించి ఎలాంటి తప్పుడు వార్తలు నమ్మవద్దని ప్రేక్షకులకు సున్నితంగా విజ్ఞప్తి చేసింది. వైరల్ అవుతున్న పాడ్‌కాస్ట్ వీడియో: వైష్ణవి తన వయసుపై ఇచ్చిన ఈ ఓపెన్ క్లారిటీ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. సాధారణంగా ఇండస్ట్రీలో హీరోయిన్లు వయసు దాచడానికి చూస్తుంటారు. కానీ వైష్ణవి మాత్రం నిజాయితీగా ఓపెన్ అయి తన అసలు ఏజ్ చెప్పేయడంతో నెటిజన్లు ఆమె బోల్డ్ నెస్ మరియు సింప్లిసిటీని తెగ మెచ్చుకుంటున్నారు. ఇక ఏదేమైనా గ్లామర్ ఫీల్డ్‌లో వయసు కంటే నటన, ఆకర్షణే ముఖ్యం. 'బేబి' సినిమాతో తనలోని నటిని నిరూపించుకుని, వరుస అవకాశాలతో దూసుకెళ్తున్న వైష్ణవి చైతన్యకు వయసుతో పనిలేకుండా మంచి ఫ్యూచర్ ఉందనడంలో సందేహం లేదు. ఈ రూమర్స్‌కు చెక్ పడటంతో ఆమె ఫ్యాన్స్ కూడా ఫుల్ హ్యాపీగా ఉన్నారు.

## మరో శంకర్ దాదా వచ్చే ఛాన్స్ కనిపిస్తోందే..



మెగాస్టార్ చిరంజీవి స్క్రీన్ పై కనిపిస్తే చాలు.. థియేటర్లలో ఓ రేంజ్ లో సందడి మొదలవుతుంది. యాక్షన్ కు యాక్షన్.. డ్యాన్స్ కు డ్యాన్స్.. కామెడీకి కామెడీ.. ఏదైనా తనదైన స్టైల్ లో చేయగల టాలెంట్ ఆయన సొంతం. ముఖ్యంగా చిరు కామెడీ టైమింగ్ కు ఇప్పటికీ ఫ్యాన్స్ లో ఉన్న క్రేజ్ వేరే లెవల్. మరి 70 ఏళ్లు దాటిన తర్వాత కూడా అదే జోష్ తో మరో శంకర్ దాదా లాంటి పాత్రలో మెగాస్టార్ కనిపిస్తే? అదిరిపోతుంది కదూ! నిజానికి శంకర్ దాదా వీదీదీలో చిరు అల్లరి అంతా ఇంతా కాదు. సీరియస్ సిచ్యువేషన్ లోనూ నవ్వులు పూయించడం, డైలాగ్ చెప్పే విధానం, బాడీ లాంగ్వేజ్.. అన్నింటిలోనూ ఆయన మార్క్ కనిపించింది. అదే సమయంలో ఫ్యామిలీ ఆడియన్స్ ను కూడా మెప్పించే ఎమోషన్ ఉండటంతో ఆ సినిమా స్పెషల్ గా నిలిచింది. అందుకే అలాంటి పాత్ర మరోసారి దక్కితే మెగాస్టార్ ఎలా సందడి చేస్తారనే ఇంట్రెస్ట్ అందరిలో ఉంది. ఇప్పుడు ఆ టాపిక్ కు దర్శకుడు బుచ్చిబాబు సనా పేరు యాడ్ కావడం మరింత ఇంట్రెస్టింగ్ గా మారింది. ఉప్పెన, పెద్ది సినిమాలతో తనదైన మేకింగ్ చూపించిన బుచ్చిబాబు.. చిరంజీవితో సినిమా చేయాలనే ఆలోచనలో ఉన్నారని ఇప్పటికే క్లారిటీ వచ్చింది. కానీ ఆ ప్రాజెక్టుపై అఫీషియల్ అనౌన్స్మెంట్ మాత్రం లేదు. కాంబోపై మాత్రం చర్చ జరుగుతోంది. ఒక వేళ ఓకే అయితే చిరంజీవి కోసం బుచ్చిబాబు ఎలాంటి కథ రాస్తారన్నదే అసలు విషయం. ఇప్పటివరకు ఆయన సినిమాల్లో ఎమోషన్స్ కు ఎక్కువ ఇంపార్టెన్స్ కనిపించింది. కానీ మెగాస్టార్ తో సినిమా చేస్తే మాత్రం స్టోరీని పూర్తిగా ఎంటర్టైన్మెంట్ వైపు తిప్పే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. చిరు కామెడీ టైమింగ్, డ్యాన్స్, మాస్ మేనరిజమ్స్ ను కథలో భాగం చేస్తే.. రెగ్యులర్ కమర్షియల్ సినిమా కంటే భిన్నంగా ఉండొచ్చనే అంచనాలు ఉన్నాయి. ఇక పెద్ది సక్సెస్ మీట్ లో చిరంజీవి, బుచ్చిబాబు మధ్య జరిగిన ఫన్నీ కన్వర్షేషన్ అందరికీ గుర్తుండే ఉంటుంది. చరణ్ తో సినిమాలో చేయించిన కష్టమైన ఫైట్లు, వర్కౌట్లను తనతో కూడా చేయిస్తావా అంటూ చిరంజీవి నవ్వుతూ బుచ్చిబాబును ఆటపట్టించారు. తన వయసుకు తగ్గట్టుగా చూసి కథ రాయాలని కూడా చెప్పారు. ఆ కామెంట్స్ తో మెగాస్టార్ ను దృష్టిలో పెట్టుకుని బుచ్చి ఆలోచిస్తే ఎలా ఉంటుందనే ఆసక్తి మరింత పెరిగింది. అయితే చిరంజీవి తన లైనప్ లోని సినిమాలతో బిజీగా ఉండగా.. బుచ్చిబాబు కూడా కొత్త ప్రాజెక్టు కోసం స్టోరీ రాస్తున్నారు! కానీ వారి కాంబోలో మూవీ వస్తుందనేది ఇప్పుడే చెప్పలేం. అయితే ఒక విషయం మాత్రం క్లియర్. చిరంజీవిలోని కామెడీ టైమింగ్ కు ఏజ్ అడ్డుకాదని ఆయన ప్రతి సినిమాలోనూ చూపిస్తూనే ఉన్నారు. కాబట్టి కథ కుదరాలి.. దర్శకుడు ఆ ఎనర్జీని పట్టుకోవాలి. ఆ కాంబో సెట్ అయితే.. మరో కంప్లీట్ ఎంటర్టైనర్ రావడం ఖాయమే.

## భార్యాభర్తల బ్రేకప్ కాజ్..



సినిమా రంగంలో హద్దుమీరిన గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటూ.. తనకంటూ కొన్ని ప్రత్యేక నైతిక విలువలను పాటిస్తున్నానని ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ ఇటీవల స్పష్టం చేశారు. పెద్ద ప్రాజెక్ట్‌లు, భారీ రెమ్యూనరేషన్లు వదులుకోవాల్సి వచ్చినా సరే... బోల్డ్ లేదా అసౌకర్యంగా ఉండే సన్నివేశాల్లో నటించే ప్రసక్తే లేదని కాజల్ కుండబద్దలు కొట్టారు. తన వ్యక్తిగత సిద్ధాంతాలకే ఎప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తానని చెప్పిన కాజల్ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. కుమారుడు నీల్ జన్మించిన తర్వాత స్క్రిప్ట్‌ల ఎంపికలో మరింత బాధ్యతగా వ్యవహరిస్తున్నట్లు చందమామ తెలిపారు. తన తల్లిని చూసి కుమారుడు గర్వపడేలా ఉండాలన్నదే తన లక్ష్యమని కాజల్ పేర్కొన్నారు. ప్రతి నటీమణికి తెరపై తమ హద్దులను నిర్ణయించుకునే పూర్తి స్వేచ్ఛ ఉంటుందని...ఇతరుల ఎంపికలను గౌరవిస్తూనే తన సిద్ధాంతాలపై తాను స్పష్టంగా ఉంటానని కాజల్ స్పష్టంగా చెప్పారు. ప్రస్తుత కాలంలో మహిళలకు ప్రాధాన్యతనిచ్చే శక్తివంతమైన పాత్రలలో అవకాశాలు వస్తుండటం సంతోషకరమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే కాజల్ అగర్వాల్ కెరీర్ పరంగా విభిన్నమైన చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. 2026 సంవత్సరంలో తను నటిస్తున్న చిత్రాల విషయానికి వస్తే... శ్రేయస్ తలపడేతో కలిసి ఆమె నటించిన రియలిస్టిక్ సోషల్ డ్రామా చిత్రం –ది ఇండియా స్టోరీ– గత జూలైలో విడుదలైంది. ఆహార కల్తీ, వ్యవసాయంలో పురుగుమందుల దుర్వినియోగం వంటి తీవ్రమైన అంశాల చుట్టూ సాగే ఈ చిత్రంలో కాజల్ లాయర్‌గా నటించి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. అంతేకాకుండా ఇండియన్ సినిమా తెరపై అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ –రామాయణం – పార్ట్ 1– చిత్రంలోనూ కాజల్ కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. భారీ బడ్జెట్ హంగులతో పౌరాణిక నేపథ్యంలో వస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటు సామాజిక అంశాలతో కూడిన రియలిస్టిక్ సినిమాల్లో నటిస్తూనే... అటు భారీ బడ్జెట్ చిత్రాలతో తనదైన శైలిలో దూసుకెళ్తూ కెరీర్‌ను ఫ్యామిలీ లైఫ్ ను అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తున్నారు. భార్యా భర్తల విడాకులకు కారణం? మరోవైపు నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ప్రభావం మనుషుల బంధాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని కాజల్ ఆందోళన వ్యక్తం చేశారు. డిన్నర్ డేట్స్‌కి వెళ్లినా ఫోన్లతోనే కాలం గడపడం వల్ల దంపతుల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ పెరిగి విడాకులకు దారితీస్తోందని హెచ్చరించారు. ఎంత బిజీగా ఉన్నా కుటుంబానికి, భాగస్వామ్యానికి సమయం కేటాయించాలని.. తన వ్యక్తిగత జీవితంలోనూ స్క్రీన్–ఫ్రీ టైమ్ పాటిస్తామని కాజల్ చెప్పిన విషయాలు నెటిజన్ల నుంచి విశేష స్పందనను రాబట్టుకుంటున్నాయి.

## ఒకే ఫ్రేమ్‌లో అక్కినేని కుటుంబం..



అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా అక్కినేని కుటుంబం మొత్తం ఒకే ఫ్రేమ్‌లో కనువిందు చేసింది. లెజెండరీ నటుడిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవి. ముఖ్యంగా ఆయన చివరి రోజులలో ప్రదర్శించన ధైర్యాన్ని తెలుగు మీడియా మర్చిపోలేదు. తనకు క్యాన్సర్ సోకిందని... త్వరలోనే ఇహలోకాన్ని వీడతానని మీడియాను స్వయంగా పిలిచి మరీ ఎంతో ధైర్యంగా చెప్పిన గొప్ప మనస్తత్వం ఏఎన్నార్‌ది. ఆయన చూపిన ఆ అసాధారణమైన ధైర్యం, ప్రాక్టికాలిటీ ఇతరులలో చూడలేము. అలాగే అన్నపూర్ణ స్టూడియోస్ శిలాఫలకాలపై ఆయన రాయించిన నిత్య సత్యాలు ఎప్పటికీ అభిమానులను వెంటాడుతూనే ఉంటాయి. తన జీవిత కాలంలోనే కాక.. తను లేకపోయినా తన కుటుంబం అంతా ఒకే తాటిపై, ఎలాంటి విభేదాలు లేకుండా ఎంతో ఆనందంగా, ఐకమత్యంగా ఉండాలని దివంగత ఏఎన్నార్ ఎంతో బలంగా కోరుకున్నారు. ఆయన కోరుకున్న ఆ కల ఇప్పుడు నిజమవుతోంది. అక్కినేని కుటుంబం ఆయన ఆశయాలను తూ.చా తప్పకుండా ఆచరిస్తోంది. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ స్పెషల్ ఫ్యామిలీ ఫోటోగ్రాఫ్ చూస్తే ఎవరైనా ఈ విషయాన్ని అంగీకరించాల్సిందే. అక్కినేని వెంకట్, నాగార్జున సోదరులు ఇద్దరు అలాగే ఏఎన్నార్ కుమార్తెలు .. వారి కుటుంబ సభ్యులతో కూడిన పూర్తి వంశవృక్షం ఈ ఫొటోలో కనువిందు చేస్తోంది ఈ అందమైన ఫొటోను షేర్ చేస్తూ యువ నటుడు అఖిల్ అక్కినేని ఎంతో భావోద్వేగానికి గురయ్యారు. తన తాత గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఈ అరుదైన చిత్రాన్ని ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ఆ) వేదికగా షేర్ చేసారు. ఈ ఫొటోలో నాగార్జున, అమల, సుమంత్, నాగచైతన్య, శోభిత, అఖిల్, సుప్రియ తదితరులంతా ఒకే చోట ఎంతో సంతోషంగా కనిపించారు. అక్కినేని ఫ్యామిలీని ఇలా ఒకే ఫ్రేమ్‌లో చూసిన అభిమానులు అమితానందం వ్యక్తం చేస్తూ అంటూ సోషల్ మీడియాలో స్లోగన్ వినిపిస్తున్నారు. మరోవైపు అక్కినేని కుటుంబంలోని హీరోలంతా కలిసి మరోసారి –మనం– చిత్రంలాంటి అద్భుతమైన మల్టీస్టారర్ లేదా –మనం– సీక్వెల్‌లో ఎప్పుడు నటిస్తారనే దానిపై అభిమానుల్లో తీవ్రమైన ఆసక్తి నెలకొంది. అయితే దీనికి సంబంధించి అక్కినేని కుటుంబం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రతి ఒక్క హీరో ప్రస్తుతం తమ సొంత ప్రాజెక్టులతో.. వేర్వేరు కథలతో బిజీగా ఉండటం... అలాగే మూడు తరాల నటులను ఒకే కథలోకి తీసుకువచ్చి –మనం– స్థాయి మ్యాజిక్‌ను రిపీట్ చేయడం అంత తేలిక కాకపోవడంతో ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఏదేమైనా... ఏఎన్నార్ ఆశించినట్లుగా కుటుంబం అంతా ఒకే కుటుంబంగా కలిసికట్టుగా ఉంటూ ఆయన జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం అక్కినేని అభిమానులకు ఎంతో సంతృప్తిని ఇస్తోంది. తెలుగు తెరపై నటనకు నిలువెత్తు రూపమైన ాచీ= ఆశయాలు, ఆయన నేర్పిన విలువలు ఎప్పటికీ అక్కినేని కుటుంబంతో పాటు అభిమానుల గుండెల్లో నిలిచి ఉంటాయి. ఈ ప్రత్యేకమైన కుటుంబ వేడుక టాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

22-09-2026

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## 7 Dead in Idukki, Malappuram Landslides; Kottayam on Alert

Malappuram: Five bodies have been recovered from among those who went missing in a flash flood in the Kottappuzha river at the TK Colony in Pookkottumpadam, Nilambur. One more person is yet to be found. The deceased have been identified as Mangadan Anas Yaseen of Edarikkode in Kottakkal, Muhammad Kutty of Tirur, Kuppanath Sajjad of Wandoor and Rahim of Karuvarakundu, local media reported. The bodies were recovered during search operations conducted last night and this morning by the National Disaster Response Force (NDRF), the Fire and Rescue Services and other volunteers. Two bodies were found this morning.

Chief Minister V.D. Satheesan will visit TK Nagar in Pookkottumpadam today. He is expected to reach the area around 2.30 pm and pay his last respects to those who died in the accident. The flash flood occurred around 5 pm yesterday at Ularvattam Kadavu and in the river near TK Colony in Pookkottumpadam, along the border of Chokkad and Amarambalam panchayats. Three people who were swept away were rescued.

Although there was no rain near the river at the time of the accident, heavy rainfall in the forest area caused a sudden increase in the water level and current in the river. The area attracts many tourists who visit after seeing videos on social media. The rocky river also poses a high risk of accidents. A large number of tourists were present at various locations along the river, from Olarvattom Canal to T.K. Colony, which are popular tourist spots. As it was a holiday, hundreds of people had gathered at Kettungal, Aanakkundu, Balawadippadi and other areas along the Koyipra foothills.After the water level suddenly rose, around 27 people who were stranded in the middle of the river were rescued by local residents and members of the Muhammad Suhail Treatment Aid Committee.However, several people remained stranded at different locations for a long time as they were unable to reach safety.

After the water level suddenly rose, around 27 people who were stranded in the middle of the river were rescued by local residents and members of the Muhammad Suhail Treatment Aid Committee. In Malappuram district, Angadipuram recorded 11 cm of heavy rain. Nilambur AWS received 5 cm. Manjeri and Nilambur main station recorded 3 cm each, while Karipur Airport recorded 1 cm. Landslide in Idukki Meanwhile, two people were reported dead, and another critically injured after a landslide struck Kottakamboor in Vattavada, Idukki, on Sunday evening. The incident occurred around 5 pm near a house along the Kadavari route while the victims were cleaning garlic. The deceased have been identified as Balakrishnan and Chinnu, both natives of Kottakamboor. Balakrishnan's wife survived the incident with injuries. Meanwhile, the other person sustained critical injuries and was rushed to Adimali Taluk Hospital by ambulance.

Speaking to ANI, Devikulam MLA F Raja said, “This afternoon in Vattavada, workers were engaged in farming when heavy rain began to fall. Seeking shelter, they moved into a nearby shed. Moments later, a landslide occurred from behind the shed, burying the structure under mud and debris.” “There were three people inside at the time; two of them were trapped beneath the soil, while one person was rescued and has since been admitted to the hospital. The bodies of the two deceased individuals have been brought to Munnar and will be transferred to the Adimali Taluk Hospital following the inquest procedures. The post-mortem and related formalities will be conducted tomorrow,” he further added. In Idukki district, Udumbannoor AWS recorded 13 cm of rainfall. Peerumedu received 11 cm. Both Idukki main station and Vattavada AWS recorded 5 cm each, while Sengulam Dam AWS got 4 cm. Places like Thodupuzha, Vellathooval AWS, and Anayirankal Dam AWS got 3 cm each. Munnar and Kundala Dam AWS recorded 2 cm each, and Myladumpara recorded 1 cm. IMD issues yellow alert in six districts, CM orders hourly assessments The India Meteorological Department (IMD) has issued a yellow alert for six districts in Keralam, forecasting isolated heavy rainfall in Pathanamthitta, Kottayam, Alappuzha, Ernakulam, Idukki and Thrissur on Monday. Read more here. In view of the flood-like situation across the state, the CM has directed that the situation be assessed on an hourly basis. Following the directive, Disaster Management Authority Commissioner Vigneswari IAS convened a meeting with the District Collectors of Idukki and Kottayam to review the situation, according to the CMO. Additionally, SMS alerts regarding the weather conditions have been issued in Idukki and Kottayam districts. The District Collectors have been instructed to assess the situation and take necessary measures, including evacuation wherever required. Rain situation in other districts In Thrissur district, Athirappalli AWS received 11 cm of heavy rainfall. Kunnamkulam, Irinjalakuda, and Lower Sholayar AWS recorded 4 cm each, while Vadakkancherry got 3 cm. Vellanikkara, Chalakkudy, Munakkal AWS, and Peechi AWS received 2 cm each. In Palakkad district, Mannarkkad AWS recorded 7 cm of rainfall. Palakkad main station and Mannarkkad main station got 6 cm each. Pattambi and Malampuzha Dam AWS received 5 cm each. Thrithala recorded 3 cm, while Parambikulam and Mangalam Dam AWS recorded 1 cm each. In Kozhikode district, Kunnamangalam AWS recorded 7 cm of rain. Urumi AWS received 3 cm. Kozhikode main station got 2 cm, while Vadakara AWS and Vilangad AWS recorded 1 cm each. In Ernakulam district, C.I.A.L. Kochi recorded 6 cm of rainfall. Aluva main station and Aluva AWS received 5 cm each. Perumbavur, Kalamassery AWS, and Odakali AWS got 3 cm each, while Choondy AWS recorded 1 cm. In Pathanamthitta district, Konni main station and Ulanad AWS recorded 5 cm each. Laha AWS got 4 cm, and Venkurinji AWS received 3 cm. Kunnathanam AWS got 2 cm, while Kurudamannil and Konni ARG recorded 1 cm each. In Kannur district, AMS Kannur recorded 5 cm of rainfall. Kannur main station, Thalassery, Pinarayi AWS, Cheruvanchery AWS, and Chemberi AWS received 2 cm each, while Ayyankunnu AWS got 1 cm. In Thiruvananthapuram district, Palode AWS and Pirappancode AWS recorded 4 cm each. Thattathumala AWS got 3 cm, and Thiruvananthapuram Airport received 2 cm. Thiruvananthapuram city and Airport Chacka ARG recorded 1 cm each. In Kollam district, Punalur and Kollam main station recorded 3 cm of rainfall each. Paripalli AWS got 1 cm. In Alappuzha district, Mavelikkara, Mancompu, and Nooranad AWS recorded 2 cm of rainfall each. Haripad received 1 cm. In Kottayam district, Kanjirappally recorded 2 cm of rain, while Kottayam main station received 1 cm. Muliyar AWS in Kasargod district recorded 2 cm of rainfall. In Lakshadweep Union Territory, Minicoy island recorded 5 cm (48.9 mm) of rain. Other islands recorded lighter amounts: Kiltan (21.2 mm), Androth (20.0 mm), Agathi (1 cm / 13.4 mm), Kavaratti (10.6 mm), Kalpeni (2.4 mm), and Amini (0.5 mm), according to the data shared by Lakshadweep Disaster Management Authority (LDMA).

## BJP, Treasury Benches Clash As J&K Assembly Session Opens



The opening day of the Autumn Session of the Jammu and Kashmir Legislative Assembly on Monday witnessed noisy scenes, repeated interruptions and sharp exchanges between the opposition BJP and the ruling National Conference-led government, with both sides raising competing political and public issues on the floor of the House. Soon after the Assembly convened, BJP legislators trooped into the well of the House and staged a vociferous protest against what they described as the Omar Abdullah government's failure to address several pressing concerns affecting the people of J&K.

Waving placards and raising slogans, BJP members highlighted the plight of National Health Mission (NHM) employees, the recent increase in electricity tariffs and the long-pending demand for regularisation of daily-wage workers. The protesters carried posters demanding justice for NHM employees, rollback of the power tariff hike and immediate steps to regularise daily-rated workers. They accused the government of neglecting the concerns of thousands of employees and workers and failing to fulfil its promises.

The BJP said employment, outsourcing of government jobs, electricity charges and workers' welfare would be among the key issues it would raise during the session. As BJP members continued their protest, legislators from the treasury benches, along with their allies in the Congress and CPI(M), staged a counter-demonstration. They raised slogans demanding restoration of statehood to J&K and criticised the Central Government over what they described as the denial of democratic and constitutional rights to the people of the Union Territory.

The competing protests turned the Assembly into a noisy battleground, with both sides attempting to dominate proceedings through slogans and placards. Amid the uproar, BJP legislators repeatedly chanted "Bharat Mata Ki Jai" and accused the Omar Abdullah government of poor governance. They also raised slogans criticising the government over electricity and water supply. The disruptions intensified, prompting Speaker Abdul Rahim Rather to repeatedly appeal to members to return to their seats. At one point, he directed that statements and slogans raised by protesting BJP members should neither form part of the official record nor be reported.

As BJP legislators continued their protest despite the Speaker's appeals, Rather asked the treasury benches to disregard the demonstrations and allow the listed business to continue. Question Hour subsequently proceeded amid persistent interruptions and sloganeering from the opposition benches. Earlier, the Assembly had assembled to pay obituary references to three former ministers before commencing legislative business. Proceedings were soon overshadowed by a heated exchange over the outsourcing of government jobs. During Question Hour, BJP members accused the Omar Abdullah-led government of facilitating outsourcing at the expense of local unemployed youth and failing to fulfil its electoral commitments on employment generation. Through a starred question, BJP legislators sought details on the number of government posts outsourced, the agencies engaged for such arrangements and the criteria adopted for outsourcing. They alleged that opportunities meant for local job seekers were being diverted through contractual and outsourced mechanisms. The issue triggered further protests from the opposition benches as members of the ruling alliance prepared to respond. Amid the pandemonium, Deputy Chief Minister Surinder Choudhary accused the BJP of deliberately disrupting proceedings for political gain. He said the government was ready to answer questions relating to public issues and governance, but alleged that the opposition was more interested in creating disturbances than engaging in debate. Choudhary said the people of J&K were watching the conduct of all political parties and would judge their performance. The BJP has indicated that it will also raise issues including alleged corruption, delays in holding Panchayat and Urban Local Body elections, unemployment, outsourcing of jobs and the increase in electricity tariffs during the session. After repeated disruptions and exchanges, the House was eventually adjourned for the day. The J&K Assembly is scheduled to reconvene on Tuesday morning, with legislative business and discussions on governance, employment, public services and other issues expected to continue.

## Ajith Fans Launch New Political Party in Tamil Nadu



Following actor Vijay's entry into politics as Tamil Nadu Chief Minister, fan clubs of several other stars are launching political movements of their own. In recent developments, fans of actor Ajith have announced the formation of a new political party called Tamilaga Makkal Kazhagam. The party was formally launched on Sunday as supporters raised the party flag at Ulundurpet in Kallakurichi district. Abith has been named founding president, with Ramkumar serving as state secretary and Mohammed Shah taking on the role of treasurer. The post of state general secretary has been left vacant. Party organizers stated that the position will remain open for Ajith Kumar should he decide to enter active politics in the future. Meanwhile, actor Ajith has not released an official statement regarding the movement. This comes shortly after actor Dhanush addressed a large crowd of supporters at a fan-organized blood donation drive. During the event, he urged fans to look beyond standard movie celebrations and audio launches, noting that the massive turnout reflected strong unity among his followers. However, Dhanush has not announced any official political party either.

## Suchika Tariyal Wins Bronze in MMA at Asian Games



Nagoya: India's Suchika Tariyal signed off with a bronze medal in the women's traditional 60kg mixed martial arts event after losing 0-2 to Singapore's Hui Hoon Teo in the extra round of their semifinal at the Asian Games here on Monday. The bronze took India's medals tally to four at the continental showpiece with three silvers coming from the shooting range. The 36-year-old had represented India in judo at the 2022 Commonwealth Games and in kurash at the 2023 Asian Games. Tariyal had defeated Mongolia's Altanchimeg Baigalmaa 2-0 in the quarterfinal to enter the last four and assure herself of a medal. Her bronze is India's first medal in mixed martial arts that made its debut at the ongoing Asian Games.

## Asian Games: Indian Shooters Win Silver in 10m Air Rifle

China claimed the gold with a world record team total of 1899.0 points, bettering their previous mark by 0.6 points Rudrankksh finished with a score of 631.8 points to occupy third place in the individual qualification standings, while Himanshu's 630.0 put himself in seventh. (Image credit: Social media) Select Deccan Chronicle Now Nagoya: India clinched a silver medal in the men's 10m air rifle team event at the Asian Games here on Monday, with shooters Rudrankksh Patil and Himanshu Dhillon also qualifying for the individual final.Rudrankksh, Himanshu and Parth Mane finished with a team total of 1890.1. China claimed the gold with a world record team total of 1899.0 points, bettering their previous mark by 0.6 points. South Korea produced a strong fightback but had settle for bronze with a total of 1884.2 points. Also Read - Asian Games 2026: Indian Women's Hockey Team Hammer Indonesia 17-1 Advertisement Rudrankksh finished with a score of 631.8 points to occupy third place in the individual qualification standings, while Himanshu's 630.0 put himself in seventh.

# రాత్రి ఏడు గంటల తర్వాత పొరపాటున కూడా కొన్ని తినకండి, నిద్ర పట్టకపోగా గుండె, లివర్ ప్రాబ్లమ్స్ వస్తాయి



రాత్రి డిన్నర్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రి ఏది పడితే అది తినడం వల్ల ఆరోగ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉంది. రాత్రి ఏడు గంటల తర్వాత కొన్ని ఆహారాలు ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని నిపుణులు అంటున్నారు. ఆ ఫుడ్స లిస్ట్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

రాత్రి ఏడు గంటల తర్వాత పొరపాటున కూడా కొన్ని తినకండి, నిద్ర పట్టకపోగా గుండె, లివర్ ప్రాబ్లమ్స్ వస్తాయి

హెల్త్ ఈజ్ వెల్త్ అంటారు. ఆరోగ్యంగా ఉంటేనే మనం సరిగ్గా పనిచేయగలం. లేదంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక, ఆరోగ్యం విషయంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం. ఇక, రాత్రి భోజనం అనేది చాలా కీలకమైంది. అయితే, మనలో చాలా మంది ఇష్టపడేది డిన్నర్‌నే. రాత్రిపూట భోజనంలో ఏది పడితే అది తింటుంటారు. రెసారెంట్లలో ఎక్కువగా తినేది రాత్రిపూటే. ఈ రాత్రిపూట భోజనంలో బిర్యానీలు, మసాలా కర్రీలు, స్నాక్స్ ఇలా చెప్పుకుంటే పోతే చాంతడంత లిస్ట్ ఉంది. రాత్రి 7 గంటల తర్వాత ఆలస్యంగా భోజనం చేస్తే, జీర్ణ సమస్యలు, కడుపులో చికాకు, అధిక రక్తపోటు మొదలైన వాటికి కారణమవుతుంది. ఆయుర్వేదం ప్రకారం, త్వరగా రాత్రి భోజనం చేయడం వల్ల మంచి నిద్ర వస్తుంది. ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎవరికైనా సాయంత్రం 7 గంటల తర్వాత ఆకలిగా అనిపిస్తే, కిచ్డి వంటి తేలికపాటి ఆహారాలు లేదా రెండు ఖర్జూరాలు లేదా కొన్ని బాదంపప్పులతో ఒక గ్లాసు పాలు తీసుకోవచ్చు. కానీ, కొన్ని ఆహారాల్ని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదు. ఆ ఫుడ్స్ తింటే ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేసినట్టే అని నిపుణులు అంటున్నారు. ఆ ఫుడ్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

ఇక, చాలా మంది రాత్రిపూట ఎక్కువగా తినేది బిర్యానీ. చికెన్, మటన్, ఫిష్, రొయ్యల ఇలా రకరకాల బిర్యానీలు తింటుంటారు. అయితే, రాత్రి ఏడు గంటల తర్వాత మటన్ బిర్యానీ తినకూడదని నిపుణులు అంటున్నారు. మటన్ బిర్యానీలు కేలరీలు, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. చాలా మంది రాత్రి బిర్యానీ తినేటప్పుడు కేలరీలు, కొవ్వు పదార్థాల్ని పట్టించుకోరు. అయితే, రాత్రి పూట ఏడు తర్వాత మటన్ బిర్యానీ తినడం వల్ల నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక, చిన్న మొత్తంలో మటన్ బిర్యానీ 500 - 700 కేలరీలకు సమానం. ఇంతమొత్తంలో కేలరీలు తీసుకోవడం వల్ల బరువు పెరిగే ప్రమాదముంది. భారతదేశంలో స్పైసీగా ఉండే ఆహారాలకు కొదవేమీ లేదు. చాలా మంది కారంగా, ఘాటుగా ఉండే ఆహారాల్నే ఇష్టపడతారు. స్పైసీ చికెన్ కర్రీ, మటన్ కర్రీ, కొల్హాపురీ చికెన్ వంటివి తింటుంటారు. వీటిని నాన్, పరాఠా, అన్నం, బ్రెడ్‌తో తింటుంటారు. కానీ, రాత్రి ఏడు గంటల తర్వాత ఇలాంటి స్పైసీ వంటకాలు తినడం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని తినడం వల్ల గుండెల్లో తీవ్రమైన మంట వస్తుంది. అంతేకాదు ఈ వంటకాల్ని నూనె, నెయ్యితో తయారు చేస్తారు. ఇది గుండె సంబంధిత సమస్యల్ని కలిగిస్తుంది. అందుకే వీటికి దూరంగా ఉండండి. సాయంత్రం 7 గంటల తర్వాత స్వీట్లు తినడం పూర్తిగా మానేయండి. ఎందుకంటే వీటిని తినడం వల్ల శరీరం నిద్రపోయే విధానానికి ఆటంకం కలుగుతుంది. అయితే, మనలో చాలా మందికి రాత్రి తిన్న తర్వాత స్వీట్లు తినే అలవాటు ఉంది. అయితే, ఈ అలవాటు వల్ల మీరు నిద్రకు ఆటంకం కలుసుదుంతి. అంతేకాకుండా మీకు ఎక్కువ తినాలనే కోరిక కలుగుతుంది. రాత్రి భోజనం తర్వాత స్వీట్లు తినడం వల్ల ఆహారం జీర్ణం కావడానికి సాయపడుతుందని చాలా మంది నమ్ముతారు. అయితే, దీనికి విరుద్ధంగా మీరు రాత్రంతా మేల్కొనే అవకాశం ఉంది.

# అడుగులు లెక్కపెట్టుకుని నడిస్తే సరిపోదు, షుగర్ తగ్గడంతో పాటు గుండెకి మేలు

వాకింగ్ ఎవరైనా సరే చేయగలిగే వ్యాయామం. ఈ రోజుల్లో నడక వల్ల ఎన్నో ఆరోగ్య లాభాలు ఉన్నాయి. అయితే, చాలా మంది అడుగులు లెక్కపెట్టుకుని మరీ వాకింగ్ చేస్తున్నారు. ప్రతి రోజూ ఒకే సంఖ్యలో అడుగులు వేయాలంటే కష్టమే. అందుకే వాకింగ్ టెక్నిక్ ఎంతో ముఖ్యం. అడుగులు లెక్కపెట్టుకుని నడిస్తే సరిపోదు, షుగర్ తగ్గడంతో పాటు గుండెకి మేలు జరగాలంటే ఎలా నడవాలో తెలుసా?

ఈ రోజుల్లో చాలా మంది అనేక రకాల సమస్యలతో బాధపడుతున్నారు. అధిక బరువు, డయాబెటిస్, గుండె జబ్బుల ముప్పు పెరుగుతుంది. శారీరక శ్రమకు దూరంగా ఉండటం వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయి. అయితే, అందరూ చేయగలిగే ఈజీ వ్యాయామం వాకింగ్. ఆరోగ్యంగా ఉండటానికి ఇది సులభమైన వ్యాయామం. ఇక, ఈ రోజుల్లో బరువు తగ్గడంతో పాటు మిగతా వ్యాధులు రాకుండా ఉండటం కోసం చాలా మంది అడుగుల లెక్కన నడుస్తున్నారు. రోజుకు 10 వేల అడుగులు నడవడాన్ని చాలా మంది టార్గెట్ పెట్టుకున్నారు. అయితే, దీనికి మించి ఆలోచించాలని ది లాన్సెట్ అధ్యయనం చెబుతుంది. అడుగులు లెక్కసుకుని నడిస్తే సరిపోదని.. ఎలా నడుస్తున్నాం అన్నది ముఖ్యమని నిపుణులు అంటున్నారు. ఆ పూర్తి వివరాలు తెలుసుకుందాం.

బిజీగా ఉన్న రోజుల్లో 10,000 అడుగుల లక్ష్యాన్ని పూర్తి చేయడం సాధ్యం కాకపోవచ్చు. అది కూడా క్రమం తప్పకుండా అంటే ఇంకా చాలా కష్టం. లాన్సెట్ ఇటీవల జరిపిన అధ్యయనంలో, 7,000 అడుగుల లక్ష్యం కూడా ఆరోగ్యానికి మంచిదని తేలింది. అంటే, మీరు రోజూ 7,000 అడుగులు నడవడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులు, డిమోషన్ వంటి వ్యాధులను నివారించవచ్చు. అంతేకాకుండా బరువు తగ్గవచ్చు.

మీరు ప్రతిరోజూ నడవడం అలవాటు చేసుకుంటే, ఆరోగ్యానికి ఎంతో మేలు చేయవచ్చు. ఇది మధుమేహం, రక్తపోటుస అనేక రకాల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఒత్తిడిని దూరంగా ఉంచడానికి వాకింగ్ బెస్ట్ ఆప్షన్. 2021 సంవత్సరంలో 'జామా' నెట్‌వర్క్ ఓపెన్ హెల్త్ జర్నల్‌లో పబ్లిష్ అయిన ఒక అధ్యయనం ప్రకారం, ఏడు వేల నుంచి పది వేల అడుగులు నడిచే మధ్య వయస్కులైన పెద్దల్లో మరణ ప్రమాదం 50-70 శాతం తగ్గింది. మీరు ప్రతిరోజూ ఒకే వేగంతో నడిస్తే.. శరీరం దానికి అనుగుణంగా మారుతుంది. ఇంటర్వెల్ వాకింగ్ మీకు మంచి ప్రయోజనాలను ఇస్తుంది. ఇందుకోసం కొంచెం సేపు నెమ్మదిగా నడవండి. ఆ తర్వాత బ్రిస్క్ వాకింగ్ చేయండి. అంటే వేగంగా నడవండి. జర్నల్ ఆఫ్ అప్లైడ్ ఫిజియాలజీ ప్రకారం, మూడు నిమిషాల పాటు నెమ్మదిగా నడుస్తూ.. ఆ తర్వాత మూడు నిమిషాలు వేగంగా నడవడం వల్ల రక్తపోటు మెరుగుపడటంతో పాటు ఫిట్‌నెస్ స్థాయిలు మెరుగుపడ్డాయి. ఇంటర్వెల్ వాకింగ్ వల్ల హృదయ స్పందన రేటు పెరుగుతుంది. స్టామినా కూడా పెరుగుతుంది. ఇది కొవ్వును కరిగించడంలో సాయపడుతుంది. అంటే బరువు తగ్గడంలో సాయం చేస్తుంది. అంతేకాకుండా కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

# వారాహి ఆలయాన్ని దేవాదాయ శాఖ మినహాయింపు ఇవ్వాలని ధర్నా

## డీసీ వ్యవహార శైలి పట్ల భక్తుల ఆవేదన




కాకినాడ, సెప్టెంబర్ 21:(జిఎస్ బి వార్త) కరప మండలం కొరిపెల్ల గ్రామం కరప - కాకినాడ ప్రధాన రహదారి పక్కన చిక్కాల వీర వెంకట సత్యనారాయణ (దొరబాబు) తన సొంత నిధులతో నిర్మించిన శ్రీశ్రీశ్రీ కాశీ వారాహి అమ్మవారి దేవాలయాన్ని దేవాదాయశాఖ స్వాధీనం తీసుకోవడం ఆపాలని కోరుతూ కాకినాడ సిటీ, రూరల్, పెదపూడి మండలాలకు చెందిన మహిళా భక్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఒక అన్య మతస్తుడు ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుతో ఈ ఆలయాన్ని దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోవడం తగదని వారు నినాదాలు చేశారు. దొరబాబు గత 26 ఏళ్ల నుండి తన సొంత నిధులతో తన సొంత గ్రామంలో ఆలయాలు నిర్మించి ఉత్సవాలు, వార్షికోత్సవాలు చేయడమే కాకుండా అన్న సమారాధనతో పాటు మహిళలకు పసుపు, కుంకుమ, చీరలు కూడా అందించారని వారు చెప్పారు. అన్య మతస్తులు ఇచ్చిన ఫిర్యాదు వెనుక ఎవరున్నారో విచారణ చేసి తిరిగి దొరబాబుకు ఆలయాన్ని అప్పగించాలని మహిళా భక్తులు డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లేకపోవడంతో వినతి పత్రం ఇచ్చేందుకు పిఠాపురంలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దగ్గరకు వెళ్లి ఇచ్చేందుకు మహిళా భక్తులు వెళుతున్న బస్సును పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో ఆ మహిళా భక్తులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసి దేవాదాయ శాఖ ఉప కమిషనర్ కార్యాలయానికి చేరుకొని శాఖ తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు పూర్తిస్థాయి బందోబస్తు పటిష్టం చేశారు.

సమస్యను తెలియజేయడానికి దేవాదాయ శాఖ డిసి డిఎల్వి రమేష్ బాబు వద్దకు దొరబాబు ఇతర మహిళా భక్తులు వెళ్లగా వారిపై రమేష్ బాబు దురుసుగా సమాధానం ఇచ్చారని బయటకు వచ్చి మహిళా భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహిళా భక్తుల చేత ధర్నా చేయించి ప్రజలకు ఇబ్బందులు కలిగించారనే నెపంతో చిక్కాల దొరబాబుపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

# బిజినెస్ ఎక్సలెన్స్ లీడర్షిప్ పురస్కారం

కాకినాడ, (జిఎస్ బి వార్త ) విద్యారంగంలో అత్యున్నత విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసేందుకు గాను. బాధ్యతాయుతమైన భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో కృషిచేసిన విదిశా ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ కొమ్మినేని వెంకటేష్ కి 2026 సంవత్సరానికి గాను టైమ్స్ వారు ప్రకటించిన బిజినెస్ ఎక్సలెన్స్ లీడర్షిప్ పురస్కారం రావడం చాలా ఆనందదాయకమని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు అలాగే అధ్యాపకులు అందరూ ఆయనను అభినందించారు. విద్యార్థులకు ఐఐటి,ఎన్ఐటి,నీట్ కోర్సులలో శిక్షణతో పాటుగా వారికి జాతీయ,అంతర్జాతీయ,రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలకు తయారు చేయడం. ర్యాంకులను సృష్టించడం. విదిష విద్యాసంస్థలకే చెల్లింది. విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో కొమ్మినేని వెంకటేష్ పాత్ర అమోఘము, అద్వితీయం, అజరామరం. విదిష విద్యాసంస్థల ద్వారా విద్యార్థులకు సేవే లక్ష్యంగా,ఆయన సమాజానికి చేస్తున్న సేవ, అకుంఠిత దీక్ష, సమయపాలన, ప్రతి




విద్యార్థినీ విద్యార్థులపై ఆయన తీసుకునే ప్రత్యేక శ్రద్ధ, విద్యార్థుల విషయ పరిజ్ఞానంతో పాటు ర్యాంకుల,మార్కులు సాధించిన తీరు అనిర్వచనియం ఆయన రెండు తెలుగు రాష్ట్రాలలో తమ విద్యా సంస్థల ద్వారా ఎంతో మంది విద్యార్థులకు అత్యంత ప్రతిష్టాత్మకమైన సంస్థలలో వారు ఉన్నత విద్యను అవలంబిస్తున్నారు. అంటే అందులో కొమ్మినేని వెంకటేష్ పాత్ర చాలా అనితర సాధ్యమైనది. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను తెస్తూ ఎప్పటినుండో వేలునూలుకుపోయిన విద్యాసంస్థలకు ఒక సవాల్ విసిరారు. పరీక్ష ఏదైనా ఫలితం మాదే... అటు ఐఐటీలో గాని, ఎన్ఐటి లో గాని విదీశ విద్యార్థుల ప్రభంజనం. మరి ఎంతోమందికి ఉపాధి ఉద్యోగాలను కల్పిస్తూ అనేకమందికి మార్గదర్శకం చూపిస్తూ విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఒక కొత్త తరానికి విధిశాయే నాంది ప్రస్తావనగా ముందుకు సాగుతున్న విదిష విద్యా సంస్థల అధినేతకి విద్యార్థులు అందరూ హార్దిక శుభాభినందనలు తెలియజేశారు. ఇలాంటి అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయని అవి వారికి కేవలం అలంకారాలు మాత్రమే అవుతాయని మనం ఇక్కడ చెప్పక తప్పదు కాబట్టి కొమ్మినేని వెంకటేష్ , విదిశ విద్యాసంస్థల ద్వారా మరింత మంది విద్యార్థులకు తమ అమూల్యమైన విద్యను అందించి ఉత్తమమైన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దగలరని కళాశాలల యాజమాన్యం కోరుకుంటుంది.

# డ్రైఫ్రూట్స్, నట్స్ ఆరోగ్యానికి మంచివే



డ్రైఫ్రూట్స్, నట్స్ పోషకాలతో నిండి ఉంటాయి. అందుకే, వీటిని మన డైట్‌లో చేర్చుకోవడం మంచిది. ఇవి రుచిగా ఉండడమే కాదు. అవసరమైన ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్‌తో కూడా నిండి ఉంటాయి. మనకి ఎన్నో రకాల డ్రైఫ్రూట్స్, నట్స్ దొరుకుతాయి. ఇవన్నింటినీ తినలేం. కాబట్టి, అసలు ఏ నట్ తింటే ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. నిజానికీ హెల్దీ డ్రైఫ్రూట్‌ని సహజంగానే ఆరబెడతారు. వాటి పోషకాలు కాపాడి షెల్ఫ్ లైఫ్‌ని పొడిగించేందుకు ఎండుద్రాక్ష వంటి వాటిని డీహైడ్రేట్ చేసి డ్రైఫ్రూట్స్ అని బాదం వంటి వాటిని నట్స్‌గా చెబుతారు. వీటన్నింటిలో కూడా ఫైబర్, ప్రోటీన్స్, హెల్దీ ఫ్యాట్స్ ఉంటాయి. అయితే, అన్ని డ్రైఫ్రూట్స్ నట్స్ తినడం కష్టమే కాబట్టి ఏది తింటే హెల్త్‌కి మంచిదో తెలుసుకుందాం.

ఏ ఫుడ్‌కి అదే ప్రత్యేకం అన్నట్లు.. ఏ డ్రైఫ్రూట్, నట్‌కి అదే ప్రత్యేకం ఒక్కో పదార్థంలో ఒక్కో గుణం ఎక్కువగా ఉంటుంది. ప్రతీ ఒక్కటి కూడా సొంత ప్రయోజనాలని కలిగి ఉంటుంది. మన అవసరాలని బట్టి వాటిని తీసుకోవాలి. వాటి ప్రత్యేకతని బట్టే మార్కెట్లో వాటి డిమాండ్ ఉంటుంది. సరఫరా ఉంటుంది.

ఇవి బాడీకి తినగానే ఎనర్జీని అందిస్తాయి. అందుకే, చాలా మంది ఉపవాసం ఉన్న సమయంలో వీటిని తింటారు. ఇందులోని కాల్షియం, ఐరన్‌లు శరీరానికి మేలు చేస్తాయి. ముఖ్యంగా, పొటాషియం, మెగ్నీషియం గుండె ఆరోగ్యాన్ని కాపాడి హైబీపిని కంట్రోల్ చేస్తాయి. అంతేకాకుండా కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. ఈ పండ్లలోని పీచు పదార్థం జీర్ణక్రియని మెరుగ్గా చేస్తాయి.

ఎండుద్రాక్ష కూడా బాడీకి ఎనర్జీని అందించి ఐరన్ సమస్యని దూరం చేస్తాయి. ఎండుద్రాక్షలో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించి జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. అంతేకాకుండా, ఇందులోని పొటాషియం రక్తపోటుని కంట్రోల్ చేసి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎండుద్రాక్ష ఐరన్‌కి మంచి మూలం అని చెప్పొచ్చు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ ఇమ్యూనిటీని పెంచి వ్యాధులు రాకుండా చేస్తాయి.

# పచ్చదనం పరిమళం..పీఠికాపుర వనం ఆవిష్కారం

## ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 18 నగరవనాలు ప్రారంభించిన పవన్ కళ్యాణ్



వాతావరణాన్ని అందించడంతోపాటు, పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో అభివృద్ధి చేసిన 'పీఠికాపుర వనం' నగర వనాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అటవీ--పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా సోమవారం నగర వనంలో మొక్క నాటి, పీఠికాపురవన ప్రారంభ సూచకంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వ నగర వన్ యోజన పథకం కింద సుమారు రూ. 1.83 కోట్ల వ్యయంతో ఆరు ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన ఈ నగరవనం పిఠాపురం పట్టణానికి సరికొత్త హరిత సొబగులను అద్దింది. గతంలో పూర్తిగా డంపింగ్ యార్డుగా, అపరిశుభ్రతకు నెలవుగా ఉన్న ప్రాంతం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో నేడు పచ్చదనపు పరిమళాలు వెదజల్లుతూ, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే నగరవనంగా మారింది.

పిఠాపురంకు ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని నగరవనంలో ఆహ్లాదం, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా తీర్చిదిద్దారు. అందులో ముఖ్యంగా నక్షత్రవనం, శివపంచాయతన వనం సందర్శకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. అటవీ శాఖ అధికారులు ఈ రెండింటి ప్రాధాన్యతను శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. 27 నక్షత్రాలకు ప్రతీకగా నిలిచే ఉసిరి, మేడి, మోదుగ, కొండమామిడి, పిప్పలి, వెదురు, రావి, మర్రి, జాతి జువ్వి, దేవదారు, పనస, జిల్లేడు, జమ్మి, విప్ప, వేప తదితర రకాల మొక్కలను ఒక వరుస క్రమంలో నాటగా, ప్రతి మొక్కను ఉప ముఖ్యమంత్రివర్యులు ఆసక్తిగా తిలకించారు. శివ స్వరూపమైన మారేడుతో పాటు వినాయకుడు, విష్ణువు, అమ్మవారు, సూర్యభగవానుడి స్వరూపాలైన మొక్కలను శివ పంచాయతనంగా ఏర్పాటు చేశారు. కార్తీక మాసంతోపాటు ప్రత్యేక దినాల్లో ఈ మొక్కలకు ప్రదక్షిణ చేయడం ద్వారా ఆయా దేవతల ప్రదక్షిణ పుణ్యం ప్రాప్తిస్తుందని వివరించారు. ప్రతి మొక్కకు శాస్త్రీయ నామం, వాడుకలో ఉన్న పేరుతో బోర్డులు ఏర్పాటు చేశారు.

అనంతరం 70 సెంట్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన మియావకీ ఫారెస్ట్ ప్లాంటేషన్‌ను, బటర్‌ఫ్లై పార్కును, నగరవనం మధ్యన ఉన్న భారీ కొలనును ఉప ముఖ్యమంత్రివర్యులు తిలకించారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలను పెంచుతూ వేగంగా పచ్చదనాన్ని అభివృద్ధి చేసే విధంగా మియావకీ పద్ధతిలో చిట్టడవిని నాటారు. బాక్స్ క్రికెట్, ప్లే కోర్ట్స్ లాంటి మరిన్ని ఆకర్షణలు నగరవనానికి జోడించనున్నారు. పిఠాపురం ప్రజలతోపాటు ఆధ్యాత్మిక సందర్శనార్థం ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని పంచే విధంగా మరింత సర్వాంగ సుందరంగా నగర వనాన్ని తీర్చిదిద్దాలని అధికారులకు సూచనలు చేశారు. అనంతరం గతంలో డంపింగ్ యార్డుగా ఉన్నప్పుడు ఆ ప్రదేశం ఎలా ఉండేది? దాన్ని ఎంత కష్టపడి నగరవనంగా తీర్చిదిద్దారో వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని శ్రీ పవన్ కళ్యాణ్ గారు తిలకించారు. ఈ సందర్భంగా పీఠికాపుర వనాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేసిన అధికారులను అభినందించారు.

కేంద్ర ప్రభుత్వ నగర వన్ యోజన పథకం సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ పట్టణాల్లో నగర వనాలు అభివృద్ధి చేస్తున్నారు. రూ. 36 కోట్లతో ఏర్పాటు చేసిన 18 నగర వనాలను ఇటీవల శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటు సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, రూరల్ శాసన సభ్యులు శ్రీ పంతం నానాజీ, ఎమ్మెల్సీ శ్రీమతి కర్రి పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ శ్రీ హరేంధిర ప్రసాద్, పీసీసీఎఫ్ శ్రీ పి.వి. చలపతిరావు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీ కళ్యాణం శివశ్రీనివాస్, సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీ తోట సుధీర్, డీసీసీబీ ఛైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి, కౌడా ఛైర్మన్ శ్రీ తలాటం సత్య, రాష్ట్ర అటవీ శాఖ ఐటీ సలహాదారు శ్రీ పెన్నమరెడ్డి నాగబాబు, పడా పీడీ శ్రీ శివరాం ప్రసాద్, సీసీఎఫ్ శ్రీమతి జ్యోతి, కాకినాడ డీఎఫ్ఓ శ్రీ రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం లో నేడు బహిరంగ సభ

ఏర్పాట్లు ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేశీధిరప్రసాద్.ఎస్పీ లు

కాకినాడ,సెప్టెంబర్ 21: (జిఎస్ బి వార్త) గౌ.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంగళవారం రెండో రోజు పర్యటనలో భాగంగా ఆర్ఆర్బీహెచ్ఆర్ కళాశాల వద్ద నిర్వహించ నున్న బహిరంగ సభ లో పాల్గొన నున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్..జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఇతర అధికారులతో కలిసి సోమవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు సిద్ధమైన సభా వేదిక ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఎస్ పి తో కలసి పరిశీలించారు. సభా వేదికపై సిట్టింగ్ ఏర్పాట్లు,పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,బ్యారికేడింగ్ వ్యవస్థ వీఐపీలు,అధికారులకు కేటాయించిన గ్యాలరీలు, వివిధ పథకాల లబ్ధిదారుల గ్యాలరీలు,ప్రభుత్వ శాఖల ఆధ్వర్యం లో ఏర్పాటు చేస్తున్న స్టాల్స్ తదితర ఏర్పాట్లను ఈ సందర్భంగా పరిశీలించారు. అదేవిధంగా సభకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రత, తాగునీరు, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా యు. కొత్తపల్లి మండలంలో దివిస్ వారి సిఎస్ఆర్ సౌజన్యంతో మత్స్య కారులకు పంపిణీ చేయ నున్న ఉపకరణాలు తదితర ఏర్పాట్లు సందర్భం గా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ హాజరు కానున్న నేపథ్యం లో బహిరంగ సభకు సంబంధించి అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో, పకడ్బందీ గా చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సభా ప్రాంగణంలో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తగిన మార్గ దర్శకాలు,బ్యారికేడింగ్, తాగు నీరు తదితర ఏర్పాట్లు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులుపరస్పర సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట పాడా పిడి శివ రామ ప్రసాద్, పెద్దాపురం ఆర్డీఓలు ఎస్. మల్లిబాబు,పి. కృష్ణమూర్తి, సంబంధిత అధికారులు కలరు.. బహిరంగ సభ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన కాకినాడ రూరల్ శాసన సభ్యులు,డిసిసిబి ఛైర్మన్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ పాల్గొన నున్న బహిరంగ సభ వద్ద ఏర్పాట్లను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణ శివ శ్రీనివాసరావు, పిఠాపురం మాజీ శాసన సభ్యులు పెండెం దొరబాబు ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు ఏర్పాటులను పర్యవేక్షించారు. ఈ పరిశీలనలో కాకినాడ, పెద్దాపురం ఆర్డీఓలు ఎస్. మల్లిబాబు,పి. కృష్ణమూర్తి, మత్స్యశాఖ అధికారి వి. కృష్ణారావు, తహసీల్దార్లు, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 100బస్తాలు సిమెంట్ ఇచ్చిన సానా సతీష్ ఫౌండేషన్ ఛైర్మన్ తలాటం హరీష్సానా సతీష్ ఫౌండేషన్ ఛైర్మన్ తలాటం హరీష్



కరప (జిఎస్ బి వార్త) : కరప మండలం కరప శివారు అగ్నికుల క్షత్రియుల పేటలో గత ఫిబ్రవరి నెలలో ఇల్లు కాలిపోయిన విషయం తెలిసిన వెంటనే కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు సానా సతీష్ ఫౌండేషన్ ఛైర్మన్ తలాటం హరీష్ (రాము) కు తెలియజేశారు. ఆయన స్పందించి పట్టా విష్ణు అనే ఫిషర్ మాన్ కి వెంటనే అక్కడికి వచ్చి చూసి నగదు సాయం చేసి, నిత్యవసర వస్తువులు బట్టలు ఇచ్చి రాబోయే రోజుల్లో ఇల్లు కట్టుకుంటే నేను సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. సోమవారం ఇంటి స్లాబ్ నిమిత్తం 100 బస్తాలు సిమెంటు అందించారు . ఈ కార్యక్రమంలో దేవు వెంకన్న జల్లా శివకుమార్ అడప శ్రీనివాస్ వేపకాయల తణుకుల రాజు గ్రామస్తులు అగ్నికుల క్షత్రియుల పెద్దలు హరీష్ కి కృతజ్ఞతలు తెలిపారు మరింత మెరుగైన సహాయ సహకారాలు అందిస్తానని సానా సతీష్ ఫౌండేషన్ ఛైర్మన్ తలాటం హరీష్ ( రాము) అన్నారు.

# రంపచోడవరం గ్రీవెన్స్ కు దరఖాస్తులు 155 లో రెవెన్యూ క్లినిక్ 8 దరఖాస్తులు



రంపచోడవరం (జిఎస్ బి వార్త) : పోలవరం జిల్లాలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాలు అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్)ఎ( రెవెన్యూ క్లినిక్) పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్, రంపచోడవరం ఆర్డీవో కె.స్వాతి నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈ వారం గ్రీవెన్స్ కు దరఖాస్తులు 155 లో రెవెన్యూ క్లినిక్ 8 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. రాజవొమ్మంగి మండలం లబ్బర్తి గ్రామంలో పండించిన పంటలన్నీ కోతులు నాశనం చేయుచున్నాయని కోతులను వెంటనే నివారించాలని ఎల్లం లక్ష్మణరెడ్డి దరఖాస్తు సమర్పించారు. పోలవరం ప్రాజెక్టులోని ముంపునకు గురైన కొండ మొదలు గ్రామానికి చెందిన సుమారు 60 మందికి 18 సంవత్సరాల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని వంజన్ జోగారావు, వేట్ల విజయ, వేట్ల సత్యనారాయణ దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం సుప్పరిపాలెం గ్రామానికి రోడ్లు, త్రాగునీరు మౌలిక సదుపాయాలు కల్పించాలని సిరిమల్లి రెడ్డి, క్రాంతి కుమార్, వి.సన్యాసి రెడ్డి దరఖాస్తు సమర్పించారు. అడ్డతీగల మండలం దుచ్చర్తి గ్రామం నుండి డి.రామవరం సెంటర్ వరకు 8 కిలోమీటర్ల తారు రోడ్డు పనులు మధ్యలో ఆగి పోయిందని వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించాలని అక్కపల్లి కిరణ్ కుమార్, బిత్తరీ అనిల్ కుమార్,బిత్తరి భూదేవి దరఖాస్తు సమర్పించారు. వై.రామవరం మండలం పైడి పుట్ట గ్రామం నుండి నులక మిద్దె గ్రామ వరకు 13 కిలోమీటర్లకు బీటీ రోడ్డు, కల్వర్ట్, వంతెనలు ఏర్పాటు చేయాలని,యార్లగడ్డ బాలికల ఆశ్రమ పాఠశాలలో డ్రైనేజ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అదేవిధంగా వంట షెడ్ మరమ్మతులు చేయించాలని ఎంపీటీసీ వీరమల్ల సుబ్బలక్ష్మి, కరణం కనకరాజు,పల్లాల పార్వతి,పల్లాల బాలు రెడ్డి తో సహా గ్రామస్తులు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మంగదయ,డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్.దాసరి రత్నాకరరావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్,జిల్లా విద్యాశాఖ అధికారి జి.శ్రీరామ్ మూర్తి , జిల్లా ఉద్యాన శాఖ అధికారి దేవదానం, సబ్ డి ఎఫ్ ఓ అనుష, డి సి హెచ్ ఎస్ సాంబశివరావు, డ్వామా పిడి రాంప్రసాద్,పీహెచ్ఓ నరేంద్ర కుమార్,జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్,జిల్లా మలేరియా అధికారి భాస్కర రావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు,అచ్చుతాచారి, రవికుమార్, రాఘవరావు,జిల్లా ట్రెజరీ అధికారి కుమార్,పిఏఓ ఎల్.రాంబాబు, డిప్యూటీ తహసిల్దార్లు శ్రీధర్, రవీంద్రబాబు,శివ, శ్రీరామచంద్రమూర్తి,డిఈలు పి. వెంకటరమణ, చైతన్య, శివ, సుబ్బారావు, డిఎస్జీసిసి జయశ్రీ, డిఎం సివిల్ సప్లై రాజేశ్వరి, ఆర్టీవో రాజేష్ కుమార్,సబ్ రిజిస్టర్ ఉపేంద్ర,ఐటీడీఏ ఏవో ఎర్రంశెట్టి రాజు, ఎల్డిఎం ప్రదీప్,సిడిపిఓలు క్రాంతి కుమరి, ప్రత్యూష,డిప్యూటీ ఏపీ ఈపీడీసీఎల్ ఇంజనీర్ సాలెం రాజ్,డిపిఎం జి. నాగభూషణరావు, జిసిసి డిఎం జయ శ్రీ, తాసిల్దారులు సిహెచ్ బాలాజీ, అమ్మాజీ, సరిత,సిహెచ్ శ్రీనివాసరావు,శివ,కరక సత్యనారాయణ, తేజస్విని,శ్రీరాముల దొర తదితరులు పాల్గొన్నారు.

# ఫకృద్దీన్ పాలెంలో సుందరీకరించిన మైసమ్మ చెరువును ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





కాకినాడ,పిఠాపురం (జిఎస్ బి వార్త ) : పిఠాపురం నియోజకవర్గంలోని ఫకృద్దీన్ పాలెం గ్రామంలో రూ. 73 లక్షల వ్యయంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన మైసమ్మ చెరువు, వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులను కేవలం నీటి వనరులుగానే కాకుండా ప్రజలకు ఆహ్లాదం, ఆరోగ్యం అందించే సామాజిక వేదికలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో మైసమ్మ చెరువును నమూనాగా అభివృద్ధి చేశారు. పిఠాపురం నియోజకవర్గ పర్యటనలో భాగంగా సోమవారం మైసమ్మ చెరువును సందర్శించిన పవన్ కళ్యాణ్ వాకింగ్ ట్రాక్, ఓపెన్ ఎయిర్ జిమ్‌తోపాటు పిల్లల పార్కును ప్రారంభించారు. అలాగే నియోజకవర్గవ్యాప్తంగా అభివృద్ధి చేసిన మరో 11 చెరువులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కాకినాడ జిల్లా పరిధిలో అభివృద్ధి చేసిన 14 చెరువులకి సంబంధించిన గ్యాలరీని సందర్శించారు. అనంతరం చెరువు గట్టు వెంబడి వాకింగ్ చేస్తూ, అక్కడ ఉన్న భారీ వృక్షాల వయసు, కొన్ని వృక్షాల శాస్త్రీయ నామం తదితర అంశాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువుల సుందరీకరణ గ్రామీణ ప్రజలకు విశ్రాంతి, వినోదంతోపాటు ఆరోగ్యాన్ని అందించడంలో ఈ చెరువులు దోహదపడతాయని తెలిపారు. చిన్నారులతో కలసి చిల్డ్రన్ పార్కు ప్రారంభోత్సవం

మోడల్ ప్రాజెక్టుగా తీర్చిదిద్దిన ఫకృద్ధీన్ పాలెం మైసమ్మ చెరువు పరిసరాలను పచ్చటి మొక్కలతో అభివృద్ధి చేసి, గట్టును బలోపేతం చేశారు. అనంతరం గట్టుపై వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో నడక ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకునేలా ఈ ప్రణాళికను రూపొందించారు. మహిళలు, యువతతో పాటు వృద్ధులు కూడా వ్యాయామం చేసుకునేలా ఓపెన్ ఎయిర్ జిమ్‌ను, జాతీయ భావన పెంపొందించేలా జెండా స్థూపాన్ని ఏర్పాటు చేశారు. చెరువు కుడి వైపున పిల్లల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన చిల్డ్రన్స్ పార్కును చిన్నారులతో కలసి ప్రారంభించారు. పార్కులో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. చిల్డ్రన్స్ పార్కులో ఆడుకుంటున్న చిన్నారులకు తినుబండారాలు, చాక్లెట్లు అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం, ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఫకృద్ధీన్ పాలెం మైసమ్మ చెరువు భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలకు మోడల్ నమూనాగా నిలవాలని ఆకాంక్షించారు.

ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన (రావీఖ్) సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్ల వ్యయంతో 105 చెరువుల సుందరీకరణ పనులు చేపట్టారు. వీటిలో దాదాపు సగానికి పైగా పనులు పూర్తికాగా, మిగిలినవి పురోగతిలో ఉన్నాయి. ఈ నెలాఖరు నాటికి అన్ని చెరువుల సుందరీకరణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

మైసమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు

అంతకుముందు ఎఫ్.కె. పాలెం మైసమ్మ చెరువు ప్రారంభోత్సవానికి ముందు గట్టుపై ఉన్న ఆలయంలో శ్రీ మైసమ్మ అమ్మవారిని పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెరువు మధ్య భాగానికి వచ్చే విధంగా నూతనంగా నిర్మిస్తున్న నందీశ్వరుడి సహిత శివుని విగ్రహాన్ని పరిశీలించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఫకృద్ధీన్ పాలెంలోని వినాయకుడి గుడిని సందర్శించారు. గ్రామస్తులతో మమేకం అవుతూ... గ్రామంలో సౌకర్యాల పరిశీలన చెరువు ప్రారంభోత్సవానికి విచ్చేసి ప్రజల వద్దకు వెళ్లి ప్రతి ఒక్కరినీ పవన్ కళ్యాణ్ ఆప్యాయంగా పలుకరించారు. ప్రజల నుంచి పలు సమస్యలపై వినతులు స్వీకరించారు. ఫకృద్ధీన్ పాలెం గ్రామ సచివాలయ భవనాన్ని, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్త కోసం విడివిడిగా ఏర్పాటు చేసిన కుండీలు పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. అక్కడ ఉన్న పారిశుధ్య కార్మికులను పలుకరించి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్, కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, మాజీ శాసన సభ్యులు పెండెం దొరబాబు, బీజేపీ నాయకులు కృష్ణంరాజు, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. డైరెక్టర్ షణ్ముఖ్, పడా పీడీ శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ ఆసుపత్రిలో క్యాన్సర్ రోగులకు అత్యాధునిక వైద్య సేవలు ప్రారంభం






కాకినాడ సెప్టెంబర్ 21(జిఎస్ బి వార్త) : కాకినాడ లో అత్యాధునిక క్యాన్సర్ వైద్య సేవలు ను మెడికవర్ హాస్పిటల్ లో ప్రారంభించారు. సోమవారం ఎ డి బి రోడ్డు లో ఆసుపత్రి ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే , టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై నూతన క్యాన్సర్ వింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాకినాడలో ఆధునిక క్యాన్సర్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని, ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో మెడికవర్ హాస్పిటల్స్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. అదేవిధంగా లయన్ చిట్నీడి శ్రీనివాస్ , డిస్ట్రిక్ట్ గవర్నర్, దుగ్గన బాబ్జీ , జనసేన పార్టీ నాయకులు కార్యక్రమానికి హాజరై నూతన క్యాన్సర్ వింగ్‌ను సందర్శించి, మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ సెంటర్ హెడ్ ఎన్. అంజిబాబు మాట్లాడుతూ, క్యాన్సర్ రోగులకు అవసరమైన సమగ్ర వైద్య సేవలను ఒకే వేదికపై అందించాలనే ఉద్దేశంతో నూతన క్యాన్సర్ వింగ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్యాన్సర్ నిర్ధారణ నుంచి చికిత్స వరకు వివిధ దశల్లో నిపుణులైన వైద్యుల సమన్వయంతో రోగులకు వైద్య సేవలు అందించేందుకు ఈ విభాగం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.క్యాన్సర్ చికిత్సలో మెడికల్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ వంటి విభాగాల సమన్వయం ఎంతో కీలకమని వైద్యులు తెలిపారు. రోగుల అవసరాలకు అనుగుణంగా వ్యక్తిగతీకరించిన చికిత్సా విధానాలను అందించడంతో పాటు, క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు కూడా మెడికవర్ హాస్పిటల్స్ నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రముఖ మెడికల్ ఆంకాలజిస్ట్ డా. మురళీధర్ మాట్లాడుతూ, క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించి, సరైన సమయంలో తగిన చికిత్స అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. కాకినాడలో సమగ్ర క్యాన్సర్ సేవలు అందుబాటులోకి రావడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా. పృథ్వీ రాజ్ మాట్లాడుతూ, ఆధునిక రేడియేషన్ థెరపీ ద్వారా క్యాన్సర్ కణాలను ఖచ్చితంగా లక్ష్యంగా చేసుకుని చికిత్స అందించవచ్చని తెలిపారు. కొత్త క్యాన్సర్ వింగ్ ద్వారా ఈ సేవలు మరింత చేరువ కానున్నాయని అన్నారు. ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా. ప్రదీప్ భాస్కర్ గారు మాట్లాడుతూ, రోగి క్యాన్సర్ రకం, దశను బట్టి రేడియేషన్ చికిత్సను ప్రణాళిక చేయడం ముఖ్యమని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో రోగి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ చికిత్స అందిస్తామని పేర్కొన్నారు. ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా. సమంత్ కుమార్ మాట్లాడుతూ, క్యాన్సర్ చికిత్సలో అవసరమైన సందర్భాల్లో శస్త్రచికిత్స కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వివిధ ఆంకాలజీ విభాగాల సమన్వయంతో సమగ్ర చికిత్స అందించడం ముఖ్యమన్నారు. ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా. శివ భరత్ మాట్లాడుతూ, క్యాన్సర్‌ను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కాకినాడలో క్యాన్సర్ వింగ్ అందుబాటులోకి రావడం ద్వారా స్థానిక ప్రజలకు నాణ్యమైన క్యాన్సర్ వైద్యం మరింత సులభంగా లభిస్తుందని తెలిపారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా చికిత్స ఫలితాలను మెరుగుపరచే అవకాశం ఉంటుందని, అనుమానాస్పద లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు మరియు ఇతర అతిథులు పాల్గొన్నారు. కాకినాడలో నూతన క్యాన్సర్ వింగ్ అందుబాటులోకి రావడంతో కాకినాడతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు సమగ్ర క్యాన్సర్ వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయి.

# గురజాడ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

## 164వ గురజాడ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు - జేసి సూరపాటి ప్రశాంత్ కుమార్



రంపచోడవరం (జిఎస్ బి వార్త) : రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో సోమవారం మహాకవి, సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, ఇతర అధికారులు గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సామాజిక దురాచారాలను ప్రశ్నించి, ప్రజల్లో చైతన్యం కలిగించిన మహనీయుడని పేర్కొన్నారు. “దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్” అనే ఆయన సందేశం నేటికీ స్ఫూర్తిదాయకమని, యువత గురజాడ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని మానవతా విలువలు, సామాజిక బాధ్యత, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం రెవెన్యూ డివిజనల్ అధికారి కె. స్వాతి,ఏపీవో జనరల్ డిఎన్వి రమణ, జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేశ్వరి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ మోహన్ రావు, డి ఆర్ డి ఏ పి డి డాక్టర్ దాసరి రత్నాకర్ రావు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. ఉమా,జిల్లా మత్స్యశాఖ అధికారిని దిల్షాద్, జిల్లా ట్రెజరీ శాఖ అధికారి కుమార్, డి సి హెచ్ ఎస్ సాంబశివరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నరేంద్ర కుమార్, రబ్బర్ బోర్డ్ అధికారి దేవదానం, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు,డాక్టర్ నీలిమ, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఐటీడీఏ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.

# కోరుకొండ సరస్వతీ విద్యానికేతన్ లో గణపతి హోమం..



కోరుకొండ సెప్టెంబర్ 21 (జి ఎస్ బి వార్త) : కోరుకొండ సరస్వతీ విద్యానికేతన్ లో సోమవారం కరస్పాండెంట్ పెనకటి గంగాధర్ రావు కుటుంబం గణపతి హోమం ను అత్యంత వైభవంగా నిర్వహించారు. గణపతి హోమం సందర్భంగా పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి నవరాత్రులు సందర్భంగా సరస్వతి విద్యానికేతన్ ఆవరణలో వినాయక మండపాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో గణపతి హోమం నిర్వహించడం జరిగింది.

# ఓటర్ జాబితాల తుది డ్రాఫ్ట్ ప్రకటన...

సామర్లకోట, సెప్టెంబర్ 21, జి ఎస్ బి వార్త : సామర్లకోట, పెద్దాపురం మున్సిపాలిటీల పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లకు సంబంధించి రూపొందించిన తుది ఓటర్ జాబితా డ్రాఫ్ట్ లను సోమవారం ప్రభుత్వ కార్యాలయాల్లో మున్సిపల్ కమిషనర్లు ఎన్ కనకారావు, శ్రీకాంత్ రెడ్డిలు ఈ డ్రాఫ్ట్ పబ్లికేషన్ ప్రతులను ఓటర్ల పరిశీలనార్థం ఆయా కార్యాలయాల నోటీసు బోర్డులో ఏర్పాటు చేశారు. సామర్లకోట మున్సిపాలిటీలో 31 వార్డులు 36 వార్డులుగా విస్తరించడంతోపాటు పెద్దాపురం మున్సిపాలిటీలో 32 వార్డులుగా విస్తరణ జరగగా ఆయా వార్డుల పరిధిలో ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాలకు చెందిన ఓటర్ల జాబితాలను ప్రభుత్వ కార్యాలయాల్లో, సచివాలయాల్లో ఈనెల 14వ తేదీన ఓటర్ల పరిశీలన నిమిత్తం ఏర్పాటు చేసినట్టు కమిషనర్లు తెలిపారు. తదుపరి వాటిపై అభ్యంతరాల సేకరణ చేపట్టిన తర్వాత తుది వాటర్ జాబితాలను రూపొందించగా వాటిని ప్రభుత్వ కార్యాలయాల్లో, సచివాలయాల్లో ఓటర్ల సమాచారం నిమిత్తం ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు. ఓటర్లు జాబితాలను పరిశీలించాలని మున్సిపల్ కమిషనర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# కరప లో కీర్తి శేషులు గురజాడ అప్పారావు జయంతి



కరప (జిఎస్ బి వార్త) సోమవారం కరప మండల పరిషత్ కార్యాలయం నందు కీర్తి శేషులు గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పుష్పమాలంకరణ చేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు , ఎంపిడిఓ శ్రీ జె. శ్రీనివాస్ , డిప్యూటీ ఎంపిడిఓ ఎస్. వి. శ్రీనివాస రావు , ఎం ఎస్ జి ఓ కర్రి శ్రీనివాస రావు , ఏ ఓ బి. ఎల్. నరసింహం , ఏపీ ఓ ఆర్. ప్రభాకర్ రావు, సీనియర్ సహాయకులు టి. సుబ్రహ్మణ్యం , మండల ప్రజా పరిషత్ కరప కార్యాలయ సిబ్బంది మరియు వీబీ జి రామ్ జి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారుల ప్రతిభకు చేయూత... 122 మంది విద్యార్థులతో ఘనంగా లిటిల్ స్టార్స్ టాలెంట్ హంట్ 2026



కాకినాడ, (జిఎస్ బి వార్త ) చేయూత చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో కాకినాడ సూర్యారావుపేటలోని చేయూత చిల్డ్రన్ హోమ్ ప్రాంగణంలో “లిటిల్ స్టార్స్ టాలెంట్ హంట్ 2026” కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. “మై కల్చర్ , మై నేచర్ , మై ఫ్యూచర్ “ అనే అంశంపై నిర్వహించిన ఎలోక్యూషన్, ఎస్సే రైటింగ్, డ్రాయింగ్ పోటీలలో 122 మందికి పైగా చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. చిన్నారులలో దాగి ఉన్న సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను వెలికితీసి వారికి ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. ఎం. రవి కుమార్ తెలిపారు. పోటీలను జూనియర్స్ మరియు సీనియర్స్ విభాగాలుగా నిర్వహించి, ప్రతి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు విజేతలను ఎంపిక చేశారు. మొత్తం 18 మంది విజేతలకు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు మరియు ప్రత్యేక బహుమతులు అందజేశారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి చిన్నారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఎలోక్యూషన్ విభాగంలో రవిశంకర్, వడ్డీ వెంకటేశ్వరరావు, ఎస్సే రైటింగ్ విభాగంలో నోరు బాలరామకృష్ణ, పి.వి. సుబ్బారావు, డ్రాయింగ్ విభాగంలో తులసీరావు, రాధాకృష్ణ, సుధాకర్ వ్యవహరించి విద్యార్థుల ప్రతిభను అంచనా వేశారు. ఈ సందర్భంగా డా. ఎం. రవి కుమార్ మాట్లాడుతూ, పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని, విద్యతో పాటు సంస్కృతి, విలువలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. ప్రతి చిన్నారికి తమ ప్రతిభను ప్రదర్శించుకునే అవకాశాలు కల్పిస్తే భవిష్యత్తులో వారు సమాజానికి ఆదర్శ పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి చింతా నారాయణమూర్తి, మహిళా విభాగ అధ్యక్షురాలు తేజస్వి, జాయింట్ సెక్రటరీ పోసమ్మ, ఉపాధ్యక్షురాలు అంగడి లక్ష్మి, సభ్యులు పవన్ కళ్యాణ్, సూర్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన న్యాయనిర్ణేతలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవకులు మరియు చేయూత కుటుంబ సభ్యులకు సంస్థ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు

# సమాజాన్ని మేల్కొల్పిన సంఘ సంస్కర్త గురజాడ

అనపర్తి సెప్టెంబర్ 21 (జి.ఎస్.బి వార్త ) సంఘ సంస్కర్త,ప్రముఖ రచయిత, మహాకవి గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా గురజాడ చిత్ర పటానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నివాళులు అర్పించారు. అనపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్’ అంటూ సమాజాన్ని మేల్కొలిపిన మహాకవి గురజాడ అప్పారావు అని’ కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనపర్తి ఎంపిడిఓ, తహసీల్దార్, అనపర్తి టౌన్ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.




Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.